# భారతీయం



సంకలనం

**పవన్ ఆకొండి**

# భారతీయం

## వాస్తవాలు తెలుసుకుందాం

# విషయానుక్రమణిక


1. మన భారతీయ విజ్ఞానం – వాస్తవాలు ..................................... 1
2. రామాయణం బిట్ బ్యాంక్ ................................................. 29
3. రామాయణంలోని 50 పాత్రలు ............................................ 39
4. మహాభారతంలోని పాత్రలు .................................................. 40

# ఇది మీ చరిత్ర

మొక్కగా వంగనిది మానుగా వంగునా అని నానుడి... బాల్యం, యవ్వనంలో నేర్పని విషయాలు కౌమార దశలోనూ వృద్ధాప్యంలోనూ నేర్పినా, నేర్చినా ఏమీ ఉపయోగం లేదు. ఈ రోజు పాఠశాల విద్యనభ్యసించే విద్యార్థులను మనం ఎందుకు చదువుతున్నావు అనే ప్రశ్న అడిగితే మీరు కనీసం ఊహించలేని విచిత్రమైన సమాధానాలు ఎదురౌతాయి.. బహుశా ఒకరిద్దరు మినహాయింపు ఉండచ్చు. వీలైతే ఒకసారి ప్రయత్నించండి. మనకు విద్య మార్కులను మాత్రమే ఇస్తే సరిపోదు, మార్పును కూడా ఇవ్వాలి. ఆ మార్పు దేనివలన ఏర్పడుతుంది అంటే ప్రశ్నించడంవలన. ప్రశ్న ఎలా ఉదయిస్తుంది అంటే ప్రయత్నం వలన, అంటే నిరంతర ప్రయత్నమే మార్పును తీసుకువస్తుంది.

సనాతన ధర్మం గురించి మనం మాట్లాడటం అంటే ఏదో ఒక విషయాన్ని చెప్పి ఇది ఇంతే, ఇది నమ్మితీరాలి  లేకుంటే కుదరదు అని చెప్పడం కాదు. ఏదైనా ఒక విషయం చెప్తే దానివలన కొన్ని ప్రశ్నలు ఉదయించాలి, ఆ ప్రశ్నలు మీరు ఊహించనన్ని. సనాతన ధర్మం ఎప్పుడూ ఏదో ఒక గ్రంథంలో వ్రాసిన విషయాలను చెప్పడం మాత్రమే ఎప్పుడూ చేయలేదు. పురాణాలు, ఇతిహాసములు, దేవీ దేవతలు, పూజలు, వ్రతాలు, నోములు ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నెన్నో ఆచార వ్యవహారాలున్నాయి. వీటన్నిటికీ సహేతుకమైన విధివిధానాలు వివరములు ఉన్నాయి.వాటన్నిటి గురించి నెమ్మది నెమ్మదిగా తెలుసుకుందాం.

అందుబాటులో ఉన్న గ్రంథాలు, పెద్దల ఉపన్యాసముల ఆధారంగా సనాతన భారతం ఎంతో విజ్ఞానదాయకమైనదని తెలిపేందుకు చేసిన ప్రయత్న ఈ 'భారతీయం'. ఒక బలమైన స్నేహితుడు లేదా బంధువు ఉంటే చాలు ఎంతో ధైర్యంగా, హుందాగా ఉండే మనం మన వారసత్వమే ఉన్నతమైనదని తెలుసుకున్న వేళ ఇంకెంత ధైర్యంగా, ఉత్సాహంగా ప్రవర్తిస్తాం? ఒకసారి ఊహించుకోండి.. అద్భుతం కదూ.. ఇపుడు అది ఊహకాదు వాస్తవమైతే... అవును అటువంటి వాస్తవాలను మీముందుకు తీసుకువస్తున్నది అందుకే.. ఉత్తేజంతో ముందుకు సాగండి. ఇది మీ చరిత్ర, మహోన్నత చరిత్రకు వారసులు మీరు. రొమ్ము విరుచుకుని నిలబడండి , సింహంలా గర్జించండి, తల ఎత్తుకు జీవించండి. పడితే ఏం పర్వాలేదు.. ఉత్తుంగ తరంగమై లేవండి. సనాతనధర్మ యువ సారథులై ముందుకు సాగండి. విజయం వైపు పయనం సాగించండి. ఇది మీ చరిత్ర మీకిచ్చే బలం.

సంకల్పించిన ప్రతి కార్యక్రమానికి సహకరిస్తున్న కుటుంబ సభ్యులకు, మిత్రులకు, పరివారమునకు హృదయపూర్వక అభినందనలు. అతి తక్కువ సమయంలోనే ఈ పుస్తకం పై స్పందించి వారి ఆశీస్సులందించిన పెద్దలకు నమస్కారములతో...

మీ.. పవన్ ఆకొండి

# <u>ఆకాంక్ష</u>

"యావత్ స్థాస్యంతి గిరయ: సరితశ్చ మహీతపే తావద్రామాయణ కథా లోకేషం పచరిష్యతి" భూమి మీద పర్వతములు నదులు ఉన్నంతకాలం 'రామాయణకథ' భూమి మీద నిలిచి ఉంటుంది. ఇది 'ఇతిహాసము'. మన దేశ చరిత్ర. ఇతిహాసమంటే ఇలా జరిగినది అని అర్థం. మన దేశాన్ని పరిపాలించిన గొప్ప చక్రవర్తులలో రాముడు' శ్రేష్ఠుడు అందుకే ఏ రాజ్యం సుభిక్షంగా ఉన్నా 'రామరాజ్యము' అంటారు. 'రామో విగ్రహవాన్ ధర్మ:' ధర్మానికి రూపముంటే అది రాముడు.'వేదోఖిలం ధర్మమూలం' "అఖిల వేదములు ధర్మమయము" కావున మన ధర్మమేమిటో మనకు తెలియాలి. అందుకే వాల్మీకి మహర్షి లౌకిక వాఙ్మయంలో రామాయణాన్ని అందించి వేదసారమును ప్రజల ముంగిట నిలిపారు.రామాయణం వేదానికి ప్రతిరూపము. శ్రీమద్రామాయణంలో దంపతుల పరస్పరానురాగము, సోదర ప్రేమ, గురుభక్తి, పితృవాక్య పరిపాలనము, మిత్రస్నేహము, శరణాగతరక్షణమ్,ధర్మానుష్ఠానము, ప్రజారంజక పరిపాలనము మొదలైన ఎన్నో విషయములు మనం నిజజీవితంలో పాటించవలసిన ధర్మములు చక్కగా నిరూపించబడినవి.

ఆంధ్రప్రదేశ్ 2023-24 విద్యాసంవత్సరం 10వ తరగతి ఉపవాచకం ఆధారంగా శ్రీ ఆకొండి పవన్ గారు ఎంతో పరిశ్రమచేసి రూపొందించిన 'రామాయణం బిట్ బ్యాంక్' విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనది. ఎంతో కూలంకషంగా పరిశోధన చేసి వారు ఈ బిట్‌బ్యాంక్ ను తయారుచేశారని అందులోని ప్రశ్నలను చూస్తేనే అర్థమౌతోంది. మన ధర్మం గురించి, ధర్మాచరణ ఆవశ్యకత గురించి , భావితరాలకు తెలియాలి అనే ఉద్దేశ్యంతో వారు ఈ పుస్తకాన్ని రూపొందించడం ఎంతగానో ప్రశంశనీయం. పాశ్చాత్యవ్యామోహమనే సుడిగాలికి రెపరెపలాడుతున్న సత్సంప్రదాయ జ్యోతికి తన చేయిని అడ్డుపెట్టి కాపాడే ప్రయత్నం చేస్తున్న ఆకొండి పవన్ లాంటివారే ఇప్పుడు దేశానికి అవసరం. ఈ పుస్తకం చదివి, అభ్యసించి విద్యార్థులుఎంతగానో ఉనయోగం పొందగలరని ఆశిస్తూ.. ఆకాంక్షిస్తూ..

మీ

కెప్టెన్. డా. ఆకెళ్ళ వి.యస్.యస్.వి.శర్మ

యమ్.ఎ. పి.హెచ్.డి.

## ఆనందాభినుతి

మనకు ఎంతో ప్రసాదించిన ఈ సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలి అనే తపనతో సమాజానికి ఉపయోగపడే ఎన్నో మంచి కార్యక్రమాలు వినూత్నమైన పద్ధతులలో నిర్వహిస్తూ నిరంతర సామాజిక స్పృహతో తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్న ఆకొండి సింహాచలం సర్వీస్ ట్రస్ట్ అమలాపురం వారు బ్రహ్మశ్రీ ఆకొండి పవన్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఈ పుస్తక ప్రచురణ అనే మరియొక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అత్యంత ముదావహం. ఎందరో అభాగ్యులకు అనాధలకు దహనాది సంస్కారాలు నిర్వహించడం, ప్రతి ఒక్కరి ముఖం మీద చిరునవ్వు చూడాలని వసుదైక కుటుంబ భావనతో నాలుగుసార్లు విద్యార్థి లోకాన్ని చైతన్య పరచడానికి బ్రదర్ హుడ్ బైక్ జర్నీలు నిర్వహించడం, ఏడవ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆకెళ్ళ రాఘవేంద్ర గారి ఐఏఎస్ అకాడమీ ద్వారా 52 వారాలు ఉచిత ఆన్లైన్ క్లాసులు నిర్వహించడం, సమాజంలోని లబ్ధ ప్రతిష్టులైన మహనీయులను
ఆహ్వానించి వారికి పరశురామ స్ఫూర్తి పురస్కారాలను ప్రదానం చేయడం, జ్ఞాన పూర్ణిమ పేరుతో సమాజంలో ఉన్న విశిష్ట జ్ఞానులను ఆహ్వానించి వారి ద్వారా జ్ఞాన ప్రబోధ చేయించడం సంస్కార భారతి జిల్లా అధ్యక్షులుగా ఇంకా ఎన్నో ఎన్నెన్నో కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ ఈనాడు యువత ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన మన భారతదేశ ఔన్నత్యం వాస్తవ చరిత్ర ఆధారంగా 355 ప్రశ్నలు జవాబులు ఈ పుస్తకం ద్వారా అందించడం జరిగింది. అంతేగాక పదవ తరగతి ఉపవాచకంగా ఉన్న రామాయణ పుస్తకం ఆధారంగా మరియొక 132 ప్రశ్నలు జవాబులు ఈ పుస్తకంలో పొందుపరచి రామాయణం మీద చక్కని అవగాహన కలగడానికి యువతకు చక్కని బాటలు వేయడం జరిగింది. పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదివి మనదైన వాస్తవ చరిత్రపైనా రామాయణం పైన ప్రాథమిక జ్ఞానాన్ని సంతరించుకుంటారని ఆశిస్తూ..

హృదయపూర్వక అభినందనలతో
డాక్టర్ పి వి ఎన్ కృష్ణ
అధ్యక్షులు, సంస్కార భారతి ఆంధ్రప్రదేశ్

# తొలి పలుకు

చిరంజీవి ఆకొండి పవన్ కుమార్ వయసులో చిన్నవాడయినా చాలా చక్కగా అనేక విషయాలలో అందె వేసిన చేయిగా తనవృత్తితోపాటు తన తాతగారి పేరున ఓ ట్రస్ట్‌ను నడుపుచూ అన్నదాన కార్యక్రమాలను చేస్తూ అందరిలోను భక్తి ప్రపత్తులు నింపడానికి తను ఎంతో తపనతో హనుమాన్ యజ్ఞంగా విస్తృతంగా పర్యటిస్తూ బహు గ్రామాలలో హనుమాన్ చాలీసాను జనాల మనసులలోని చొప్పిస్తూ భక్తి ప్రపత్తులను ప్రజ్వలిపంజేయుచూ పిల్లలకూ పెద్దలకు కూడా యుపయుక్తమగువిధముగా రామాయణం నుండి మరియు చరిత్ర నుండి అనేకానేక ప్రశ్నలు వాటి జవాబులు క్రోడీకరించి. శ్రమదమాదలతో కూడుకొన్నదైనా ధార్మిక చారిత్రక మనోవికాశానికి వినియోగపడేలా ఓ చిన్నపుస్తకంలో అమితమైన విషయాలను అలరింపజేసి అందరికీ అందజేయాలనే కాంక్ష దానిని సద్వినియోగంలోనికి తేవడానికి తపన ఎంతో ముదావహం. వీరికి తప్పక భగవంతుని ఆశీస్సులు లభించగలవు. ఉమామహేశ్వరుని దీవెనలతో మరింతగా ముందుకు రాగలరని ఆశిస్తూ ఆశీర్వదిస్తూ..


శివరామ్ భైరవభట్ల

కొక్కిరాపల్లి

రిటైర్డ్ ఏఈఓ

పిన్ 531055

# అక్షరయజ్ఞం.. అభినందనీయం

ఆదౌ రామ తపోవనాది గమనం – హత్వా మృగం కాంచనం – వైదేహీ హరణం జటాయు మరణం – సుగ్రీవ సంభాషణం సముద్ర తరణం – లంకాపురీ దహనం పశ్చాద్రావణ కుంభకర్ణ హననం – యేతద్ధి రామాయణం

24000 శ్లోకాల రామాయణాన్ని ఇలా ఒక్క శ్లోకంలో చెప్పేసినా పూర్తిపాఠం చదివినపుడు పొందే రసానుభూతిని మాటల్లో వర్ణించలేము.వాల్మీకి మహర్షి వ్రాసిన రామాయణం ఎన్ని భాషలలోనికి అనువదింపబడిందో , ఎంతమంది కవుల కలాలలో కొత్త రూపాలను సంతరించుకున్నదో చెప్పడం ఎంత కష్టమో

సుమారు 11వేలకు పైగా రామాయణాలు రచింపబడ్డాయని చరిత్రకారులు చెప్తారు.ఇందులోని పాత్రలన్నీ ద్వంద్వ ప్రవృత్తి లేకుండా ప్రవర్తించడాన్ని వాల్మీకి మహర్షి ఎంత అద్భుతంగా అక్షరీకరించాడో తెలియాలంటే రామాయణాన్ని అక్షరం వదలకుండా చదవాలి. అలా చదివితేనే మూలం ఏదో కల్పన ఏదో తెలుస్తుంది. ఆకొండి సింహాద్రి గారి మనుమడు, ఆకొండి గోపాలక&కృష్ణ మూర్తి, సత్యవతి గార్ల తనయుడు నాకు సోదరుడు చి.పవన్ వ్రాసినవన్నీ చదివిన తర్వాత మూలాన్ని తాను ఎంత చక్కగా ,ఎంత లోతుగా అధ్యయనం చేసాడో తెలుస్తోంది.

శ్రీమద్రామయణాన్ని ఎన్నోసార్లు చదివిన వార్కి కూడా తెలియని ప్రశ్నలు ఇందులో ఉన్నాయంటే అతిశయోక్తి లేదు.

అలాగే రామాయణం గురించి కాకుండా వ్రాసిన 355 ప్రశ్నలు – సమాధానాలు చూస్తే మన భారతీయ సంస్కృతి, సంప్రదాయలను అధ్యయనం చేసిన తీరు ఎంత లోతుగా ఉందో తెలుస్తుంది.కళలు, చరిత్ర, పురాణం వేదాలు, విజ్ఞానం .. యిలా ఎన్నో అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే ఈ అక్షరయజ్ఞం చేసినట్లు తెలుస్తోంది.

నిస్సందేహంగా విద్యార్థులకు అధ్యాపకులకు విషయాసక్తి ఉన్న ప్రతీ ఒక్కరికీ ఎంతో ఉపయుక్తంగారచించిన చి.పవన్ మున్ముందు విద్యార్థులకు ఉపయుక్తమైన రచనలెన్నో చేయాలని ఆకాంక్షిస్తున్నాను.

ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తూ ఎంతోమంది అభిమానాన్ని చూరగొన్న చి॥పవన్ సాహిత్యసేవలో కూడా సుస్థిరమైన స్థానాన్ని పొందాలని అభిలషిస్తూ ...

శుభాశీస్సులతో...

గజల్ శిరోమణి ఆర్.వి.యస్.యస్. శ్రీనివాస్

9425012468

# మన భారతీయ విజ్ఞానం - వాస్తవాలు

1. ఆర్యభట్టు ఏ కాలమునకు చెందిన వారు?

   జ. క్రీ.శ.476

2. "భూగోళ: సర్వతో వృత్త:" అని చెప్పింది ఎవరు?

   జ. ఆర్యభట్టు

3. ఆర్యభట్టు వ్రాసిన గ్రంధం పేరేమిటి?

   జ. ఆర్యభట్టీయం

4. "పంచ సిద్ధాంతిక" అను గ్రంధం రచించినది ఎవరు?

   జ. వరాహమిహురుడు

5. వరాహమిహురుడు ఏ కాలానికి చెందినవారు?

   జ. క్రీ.శ.505 – 587 (6వ శతాబ్ధము)

6. ఆర్యభట్టు యొక్క గణన ప్రకారం భూమి తన కక్ష్యలో తాను తిరుగుటకు పట్టు సమయం?

   జ. 23గం.56ని.4.1సెకన్లు

7. భూమి గురుత్వాకర్షణ శక్తి కలిగి వుందని లీలావతి అను గ్రంధంలో వివరించినది ఎవరు?

   జ. భాస్కరాచార్యుడు (క్రీ.శ.1114)

8. గురుత్వాకర్షణ శక్తి విషయాలను ప్రస్తావించిన బ్రహ్మ స్ఫుర సిద్ధాంత గ్రంధకర్త ఎవరు?

   జ. బ్రహ్మగుప్తుడు (క్రీ.శ.591)

9. ఋగ్వేద ప్రకారం ఒక కాంతి కిరణం అర నిమిషమునకు ఎంత దూరం ప్రయాణిస్తుంది.

   జ. 2202 యోజనములు

10. ఒక యోజనము అనగా ఎంత దూరం?

    జ. 9 మైళ్ళ 160 గజాలు / 9.11 మైళ్ళు (సుమారుగా)

11. రాజా జైసింగ్ 2 నిర్మించిన ఖగోళ శాల పేరేమిటి?

    జ. జంతర్ మంతర్

12. ప్రపంచంలో అతిపెద్ద "సన్ డయల్" ఎక్కడ ఉంది? దాని పేరేమి?

    జ. జైపూర్‌లో – సామ్రాట్

13. తోకచుక్కల గురించి ప్రస్తావిస్తూ అగస్త్యునిచే గ్రంధస్థం చేయబడిన గ్రంధం పేరు?

    జ. శక్తిమంత్రము

14. క్రీ.పూ.5వ శతాబ్దంలో ప్రపంచంలోనే ప్రప్రధమంగా శస్త్ర చికిత్స చేసిన భారతీయ శాస్త్రవేత్త (వైద్యుడు) ఎవరు?

    జ. సుశ్రుతుడు

15. సుశ్రుతుడు ఎవరి వద్ద శస్త్రచికిత్స విద్యను అభ్యసించాడు?

 జ. ధన్వంతరి

16. సుశ్రుతుడు రచించిన వైద్యగ్రంథం పేరేమిటి?

 జ. సుశృత సంహిత

17. మనిషి ముఖ కవళికలు, నాడి, శరీర వాసనలు చూసి ఆరోగ్య పరిస్థితిని గుర్తించే శాస్త్రం?

 జ. మాధవుని 'నిధాన' శాస్త్రం.

18. రోగం మొదట మానసిక స్థాయిలో ఉద్భవించి నెమ్మదిగా ప్రాణవ్యవస్థను దెబ్బతీస్తుందని వివరించిన గ్రంథం?

 జ. యోగవాశిష్ట్యం

19. వేదకాలం నాడు ఆయుర్వేదం ఎన్ని శాఖలుగా విభజించబడింది?

 జ. ఎనిమిది

20. ఋగ్వేదంలో ప్రస్తావన ప్రకారం మాతృగర్భం బయట ఫలదీకరింపబడిన వారు ఎవరు?

 జ. అగస్త్యుడు

21. గోమూత్రం యాంటీ బయోటిక్ గా అమెరికాలోని పేటెంట్ కార్యాలయం ఏ సంవత్సరంలో పెటెంట్ ఇచ్చింది?

 జ. 2003, జూన్‌లో

22. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) సంప్రదాయ ఆరోగ్య విజ్ఞానాన్ని ప్రోత్సహించడం ప్రారంభించిన తర్వాత ఏ చికిత్సకు ప్రాముఖ్యత లభించింది?

 జ. పంచగవ్య చికిత్సకు

23. తులసిని ఏ వ్యాధులలో నొప్పి నివారిణిగా ఉపయోగిస్తున్నారు?

 జ. క్యాన్సర్

24. వేపను వ్యవసాయంలో ఎలా వాడాలో ఉపయోగించిన గ్రంథం?

 జ. ఉపవన వినోది

25. బహుళ జాతి సంస్థలు పసుపు పై పొందిన పేటెంట్‌ను ఇది సంప్రదాయక విజ్ఞానంగా గుర్తిస్తూ రద్దు చేయబడ్డ సంవత్సరం.

 జ. 2005, వందనా శివ

26. జైపూర్‌ఫుట్ గా పిలువబడే కృత్రిమ కాలును ఎప్పుడు కనుగొన్నారు?

జ. 1968లో

27. కృత్రిమ కాలుతో నర్తించిన నర్తకి పేరు?

జ. సుధా చంద్రన్

28. క్రీ.శ.1వ శతాబ్ధంలో వృక్ష కణ నిర్మాణం, కిరణజన్య సంయోగ క్రియలను వివరిస్తూ గ్రంధరచన చేసినదెవరు.?

జ. పరాశర మహర్షి

29. పరాశరుడు వృక్షాల యొక్క బీజాలను ఎన్ని రకాలుగా వర్గీకరించాడు?

జ. 2 రకములు 1.ఏకదళబీజం 2. ద్విదళబీజం

30. మొక్కలు స్పందనలు కలిగా ఉంటాయని ఆధునిక కాలంలో శాస్త్రీయంగా నిరూపించినది ఎవరు?

జ. జగదీష్ చంద్రబోస్

31. పశువైద్య పితామహుడు ఎవరు? అతను ఏ కాలము వారు?

జ. సలిహోత్రుడు, వీరు క్రీ.పూ. 8వ శతాబ్ధం వారు.

32. పశువైద్యమునకు సంబంధించిన గ్రంధము?

జ. హయ – ఆయుర్వేదం

33. వరాహమిహురుడు వర్షం కొలిచే విధానాన్ని ఏమని వివరించారు?

జ. 'అధికలు'

34. వర్షపు నీటిని కుంటలలో, జలాశయాలలో నిలవ ఉంచి వాటిని ఎలా వినియోగించుకోవాలో తెల్పినది ఎవరు?

జ. కాశ్యపుడు, కౌటిల్యుడు.

35. క్రీ.పూ. 4వ శతాబ్ధంలో గుజరాత్ ప్రాంతంలో నిర్మించబడ్డ జలాశయం?

జ. సుదర్శన జలాశయం

36. భూ గర్భంలో నీటి జాడలు తెలుసుకునే విధానం చూపినదెవరు?

జ. విశ్వవల్లభ అనే పుస్తకంలో చక్రపాణి

37. క్రీ.పూ. 400 సం॥ల నాడు సేంద్రీయ ఎరువు, పంటమార్పిడి, పంటల విశ్రాంతి మొ॥గు విషయాలను వివరించినది ఎవరు?

జ. కౌటిల్యుడు

38. 'మనం భారతీయులకు ఎంతో ఋణపడి ఉన్నాం'. వారే ప్రపంచానికి గణితంలో సులభంగా లెక్కించే 'దశాంశ పద్ధతి' కనుగొన్నారు. అన్న ఈ శతాబ్ధపు ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త ఎవరు?

 జ. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

39. ఓడలను ఎలా నిర్మించాలి అనే విషయాన్ని యుగ కల్పతరువు అనే గ్రంధం ద్వారా తెలిపింది ఎవరు?

జ. భోగరాజు

40. ఏ యంత్రమునకు ఏ లక్షణముండాలో తెల్పుతూ 'భోగరాజు' రచించిన గ్రంధమేది?

 జ. సమరాంగణ సూత్రధార

41. 'యంత్ర స్వరూపం' ద్వారా విమానంలోని యంత్రాలను గూర్చి తెలుపుతూ వ్రాసిన మహర్షి ఎవరు?

ජ. భరద్వాజ మహర్షి

42. ఏ గ్రంథంలో యంత్ర భాగాల గూర్చి వర్ణిస్తూ చెప్పబడింది?

ජ. యంత్రార్ణవము

43. 1895వ సం॥లో రైట్ బ్రదర్స్ కంటే ముందు మన భారతదేశంలో అప్పటి బరోడా మహారాజు సమక్షంలో ప్రస్తుత ముంబయ్ నగరంలోని చౌపత్తి బీచ్ (దాదర్)లో 1500 అడుగుల ఎత్తుకు ఎగిరిన విమాన ప్రదర్శన చేసినది ఎవరు?

జ. సంస్కృత పండితులైన శ్రీ శివకుమార్ బాపూజీ తల్‌పడే గారు.

44. రైట్ బ్రదర్స్ కన్నా ముందు మన భారతదేశంలో ప్రయోగించిన విమానం పేరేమి?

జ. మరుత శక్తి

45. ప్రాచీన గ్రంథముల ప్రకారం భరద్వాజుడు విమానమునకు ఉపయోగించు ఇంధనములు ఎన్ని రకములు? అవి ఏవి?

జ. 4 రకాలు 1.వనస్పతి తైలం 2.పాదరసపు వాయువు 3. సౌరశక్తి 4. వాతావరణ ఇంధనం (నేరుగా గాలి నుండి శక్తి)

46. పాదరసం వినియోగించే విధానాన్ని విపులంగా వివరించిన గ్రంథం 'సమరాంగణ సూత్రధార' ను రచించినది ఎవరు?

జ. భోగరాజు

47. భోగరాజుచే రచింపబడిన సమరాంగణ సూత్రధార అను పాదరస ఇంధన వినియోగాన్ని వివరించే గ్రంథమును ఆంగ్లంలోకి అనువదించినది ఎవరు?

జ. పాశ్చాత్యుడైన విలియమ్ క్లోరెండాన్

48. యుద్ధ సమయాలలో విమానం కనబడకుండా దాచిపెట్టే యంత్రం?

జ. తమోగర్భ యంత్రము

49. శబ్ధము లేదా వాక్కు యొక్క జననాన్ని వివరించిన మహర్షి ఎవరు?

జ. పాణిని

50. పాణిని వివరించిన శబ్ధం యొక్క రూపములు ఎన్ని? అవి ఏవి?

జ. 1.పరా 2.పశ్యన్తి 3.మధ్యమ 4.వైఖరి

51. భావ ప్రకటన కొరకు వృక్షములు వాడే వాక్కు.

జ. పరావాక్కు

52. భావ ప్రకటన కొరకు పక్షులు వాడే వాక్కు.

జ. పశ్యన్తి

53. భావ ప్రకటన కొరకు జంతువులు, పశువులు వాడే వాక్కు.

 జ. మధ్యమ

54. భావ ప్రకటన కొరకు మనుష్యులు వాడే వాక్కు.

 జ. వైఖరీ వాక్కు

55. అక్షరములు ఉచ్ఛరించే స్ధానాల ఆధారంగా అవి ఎన్ని రకాలుగా విభజించబడినది? అవి ఏవి?

 జ. 4 రకములు 1.కంఠ్యములు 2. మూర్ధ్యములు 3.దంతన్యములు 4. ఓష్ఠ్యములు

56. నటరాజ నృత్య భంగిమలో సృష్టి రహస్యం దాగి ఉందని “Tao of Physics” లో వివరించిన ప్రఖ్యాత అణు భౌతిక శాస్త్రవేత్త ఎవరు?

 జ.శ్రీ సర్ ఫ్రిట్జ్ ఆఫ్ కాప్రో

57. క్రీ.పూ.6వ శతాబ్ధంలో రచించిన వైశేషిక శాస్త్రంలో ఈ జగత్తు యొక్క విశ్లేషణను పరమాణువుల దృష్టిలో సూత్ర రూపంగా శాస్త్రీకరించిన మహర్షి ఎవరు?

 జ. కణాద మహర్షి

58. ఈ మధ్యకాలంలో 'స్ట్రింగ్ థియరీ' అనే ఒక నూతన సిద్ధాంతాన్ని శాస్త్రజ్ఞులు ప్రతిపాదించారు. ఇదే విషయాన్ని వేదంలోని ఏ అంశంలో చెప్పబడింది.

జ. శతపద బ్రాహ్మణం (8.7.3.10)

59. ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన వేరు వేరు గ్రహాల మీద వేరు వేరు కాలగమనం ఉంటుంది అనే సత్యం మనకు ఏ భారతీయ గ్రంధాలలో కనబడుతుంది?

జ. శ్రీమద్భాగవతం, యోగవాశిష్టము మొ॥గు గ్రంధాలు.

60. సులభంగా విద్యుత్ ఉత్పత్తి గావించే విధానం వివరించిన మహాముని ఎవరు?

జ. అగస్త్య మహాముని

61. మయమత – కాలమూల శాస్త్రం అను వాస్తు గ్రంధంలో ఇటుకల తయారీ విధానం గూర్చి వివరించనది ఎవరు?

జ. కపిల వాత్సాయనుడు

62. ప్రాచీన భారతదేశంలో కలప, ఇనుము ఉపయోగించకుండా నిర్మించిన 3 అంతస్తుల నిర్మాణం ఏది?

జ. చంద్రగిరి కోట

63. భారతావనిలో నగర నిర్మాణ కళ ఎంత పూర్వమునకు చెందినది?

జ. సుమారు క్రీ.పూ. 3000 సం॥లు

64. తన వాస్తు శాస్త్ర గ్రంధంలో కొండ మార్గాలు, రహదారులు, కల్వర్టుల నిర్మాణం గురించి వివరించినది ఎవరు?

జ. విశ్వకర్మ

65. ప్రపంచంలోనే మొట్టమొదటి ఆనకట్ట ఏది?

జ. కలవై ఆనకట్ట (తమిళనాడు)

66. నేటికీ నీటిని కలుపుతూ చెక్కు చెదరకుండా నిలచి ఉన్న **కలనై** ఆనకట్ట ఏ నదిపై నిర్మించబడినది?

జ. కావేరి

67. కలనై ఆనకట్ట నిర్మించినది ఎవరు? ఎప్పుడు?

జ. చోళరాజు 'కరికాళ చోళుడు' క్రీ.శ.2వ శతాబ్దం.

68. సుదర్శన జలాశయం ఎప్పుడు నిర్మించబడినది?

జ. క్రీ.పూ.4వ శతాబ్ధం

69. పత్తి నుండి కాగితం తయారు చేసే ప్రక్రియ ఎందులో చెప్పబడింది?

జ. యాజ్ఞవల్క స్మృతి (క్రీ.పూ.4వ శతాబ్ధం)

70. అలెగ్జాండర్ దూత అయిన 'Nearchus' భారతీయుల పత్తిదారములను దంచి కాగితం తయారు చేస్తారని తెలిపినట్లు తన పుస్తకంలో వ్రాసిన పాశ్చాత్య వ్యక్తి ఎవరు?

జ. మాక్స్‌ముల్లర్ (1860)

71. క్రీ.శ.2వ శతాబ్ధ కాలానికి చెందిన ఆనాటి సింధు, తుర్కిస్తాన్ ప్రాంతాల భాషలో వ్రాసిన వ్రాత ప్రతులను కనుగొన్న బ్రిటీష్ పురావస్తు పరిశోధకుడు ఎవరు?

జ. సర్ M.A.Stein

72. భూకంపం రావడానికి 7రోజులు ముందు ఆకాశంలో వింత మేఘాలు కనిపిస్తాయని చెప్పినది ఎవరు?

జ. వరాహ మిహురుడు

73. భూ అంతర్భాగంలో నీటి ప్రవాహ మార్గాలను గూర్చి వివరించిన గ్రంధం ఏది?

జ. బృహత్ సంహిత్

74. భారతీయ రసాయన శాస్త్ర గనిగా పిలువబడేది ఎవరు?

జ. ఆచార్య నాగార్జునుడు

75. 1500 సంllలుగా ఎండకూ, వానకూ, గాలికీ ఎండుతూ,తడుస్తూ తుప్పుపట్టని ఇనుపస్థంబం ఎక్కడ ఉంది?

జ.ఢిల్లీ, కుతుబ్‌మినార్ ప్రాంగణంలో

76. ఆది శస్త్ర చికిత్సా నిపుణుడైన సుశ్రుతుడు కంటికి శస్త్ర చికిత్స చేసి కాటరాక్ట్ తొలగించడానికి భూతద్దం / లెన్స్ వాడినట్లు ఏ గ్రంధంలో చెప్పబడింది?

జ. సుశ్రుత సంహిత 'క్రీ.పూ.800)

77. 3 రకముల భూతద్దముల గురించి తన 'న్యాయ దర్శన సూత్రాలు' గ్రంధంలో తెలిపింది ఎవరు?

జ. గౌతముడు

78. ఆయుర్వేదంలో శరీరంలోని విషాన్ని తొలగించే ప్రక్రియను ఏమంటారు?

జ. ఆగద తంత్ర.

79. భారతీయుల శాస్త్రముల ప్రకారం ఎన్ని రకముల వజ్రముల గురించి వివరణలు ఉన్నాయి?

 జ. 8

80. ఔషదములలో ఉపయోగించు వజ్ర వివరము?

జ. వజ్రభస్మం

81. తన అర్ధశాస్త్ర గ్రంథంలో వజ్రాల ఎగుమతి గూర్చి చర్చించినది ఎవరు?

జ. కౌటిల్యుడు

82. మన ప్రాచీన భారతీయ శాస్త్రజ్ఞులు ఎన్ని రకాల అయస్కాంతములను గుర్తించారు?

జ. 90 రకములు

83. అయస్కాంతముల గురించి వివరించిన భారతీయ గ్రంథాలు?

జ. రసర్నవతంత్ర, రసార్నవం, రసవాగ్భట, రసేంద్ర చూడామణి మొ॥వి.

84. ప్రపంచంలోనే మొట్టమొదట వైర్‌లెస్ ప్రసార పద్ధతిని కనుగొన్న సుప్రసిద్ధ భారతీయ శాస్త్రవేత్త ఎవరు?

జ. శాస్త్రవేత్త జగదీష్ చంద్రబోస్

85. క్రీ.పూ. 400 సం॥ల నాడు భారతదేశంలో చెట్లకు సుందరమైన గొర్రె ఊలు సమానమైన అతి నాణ్యత కల్గిన పత్తి పండుతుందని వ్రాసిన గ్రీకు పరిశోధకుడు ఎవరు?

 జ. హిరోడాటస్

86. భారతీయులు ఏ కాలంలో చైనా, రోమన్, అరబ్ దేశాలకు పత్తిని ఎక్కువ ఖరీదుకు అమ్మేవారు?

జ. గుప్తుల కాలం (క్రీ.పూ. 200)

87. వేదాలలోని అభ్యాసముల ఆధారంగా తొలిగా పత్తి చెట్లను పెంచి, పత్తిని తీసిన ఋషి ఎవరు?

జ. గత్సయదుడు

88. వైదిక భాషలో ముడి దారాన్ని ఏమని అంటారు?

తంతువు

89. దారం తయారీలో మిగిలిన పత్తిని ఏమంటారు?

జ. ఓతువు

90. ఒక చిన్న రత్నాల భరణిలో 60 గజాల వస్త్రం ఉంచగలిగేలా నేయగల నేర్పరితనం భారతీయుల సొంతమని అభిప్రాయపడ్డ ఫ్రెంచ్ యాత్రికుడు ఎవరు?

జ. (Tavernier 17వ శతాబ్దం)

91. ఏ భారతీయ వస్త్ర కళానైపుణ్యం గురించి ఈనాటికీ యూరప్ దేశాల వార్కి అంతు పట్టని విషయంగా ఉంది.

జ. చింజ్ (అంటే కళంకారీ కళానైపుణ్యం)

92. 16వ శతాబ్దం నాటికి ఏ ప్రాంతం నుండి ప్రపంచంలో మొట్టమొదటిసారిగా అద్దకపు వస్త్రాల ఎగుమతి జరిగింది.

జ. సూరత్

93. మన పద్ధతులను ఉపయోగించి తొలిసారి అద్దకపు వస్త్రాలను తయారు చేయడానికి ప్రయత్నించి విఫలమైన దేశం ఏది? ఎప్పుడు?

జ. 1678 లో హాలెండ్.

94. భారతీయుల చేనేత ప్రతిభను గూర్చి చర్చించిన ఏనాటి ఉత్తరాలు నేటికీ యూరోపియన్ గ్రంధాలయాలలో ఉన్నాయి?

జ. 1742, 1747

95. వేద అధ్యయనం ఎన్ని విద్యలతో కూడినది?

జ. 14. (4 వేదాలు, 6 వేదాంగములు, 4 ఉపాంగములు)

96. ఋగ్వేదమునకు ఉపవేదం ఏది?

జ. ఆయుర్వేదం

97. ప్రతి వేదమునకు ఎన్ని భాగములుంటాయి? అవి ఏవి?

జ. 4. 1) సంహిత 2) బ్రాహ్మణం 3) అరణ్యకం 4) ఉపనిషత్

98. వేదములు ఎన్ని? అవి ఏవి?

జ. 1. ఋగ్వేదము 2. యజుర్వేదము 3. సామవేదము 4. అధర్వణవేదము

99. వేదాంగములు ఎన్ని? అవి ఏవి?

జ. 6. 1.శిక్ష 2.వ్యాకరణం 3.ఛందస్సు 4 నిరుక్తం 5.జ్యోతిషం 6.కల్పం

100. నాలుగు వేదములకు భాష్యమును రచించినది ఎవరు?

 జ. సాయనాచార్యుల వారు

101. ఋగ్వేదంలో పూర్తి శాఖలు ఎన్ని?

 జ. 21

102. పాశ్చాత్య రచయితలు సృష్టించిన 'ఆర్యజాతి' సిద్ధాంతం ఏ రూపంలోనూ నిలవజాలదని తన రచనల్లో పేర్కొన్న ప్రపంచ మేధావి ఎవరు?

జ. డా.బి.ఆర్.అంబేద్కర్

103. ఆర్యుల సిద్ధాంతం గురించిన హేతువులు, ఋజువులు వేదంలో అసలు కనిపించవన్న గురువు ఎవరు?

 జ. అరబిందో

104. మైకో కార్డినల్ డి.ఎన్.ఏ పై పరిశోధన చేసి భారతీయుల 'వంశవృక్షం' చాలా పురాతనమైనదని చెప్పిన జన్యు శాస్త్రజ్ఞుడు ఎవరు?

 జ. స్టీఫెన్ ఓపెన్ హియర్

105. భారతదేశపు ప్రభావం ఇతర దేశాలపై ఉందని, ఇక్కడి ప్రజలే యూరప్ తదితర ప్రాంతాలకు వలస వెళ్ళి ఉంటారని ఋజువులతో సహా నిరూపించిన సుప్రసిద్ధ (ఇండనాలజిస్ట్) ఎవరు?

 జ. డేవిడ్ ఫ్రాలే

106. ఋగ్వేదంలో సరస్వతీ నదీ ప్రస్తావన ఎన్నిసార్లు కనిపిస్తుంది?

 జ. 72 సార్లు

107. రాజస్థాన్ వాటర్ డిపార్ట్‌మెంట్ వారు (BARC) వారు PRLఅహ్మదాబాద్ వారు సరస్వతీ నదీ ప్రాంతాన్ని నేటి ఏ నదిగా కనుగొన్నారు?

జ. గాగర్ (1983)

108. సరస్వతీ నదిని ఏమని పిలిచేవారు?

 జ. సరస్సుల నది

109. శ్రీకృష్ణుడు ద్వారకను ఏ నదీ తీరంలో నిర్మించారు?

 జ. గౌమతి నదీ తీరం

110. ద్వారకలోని సభా మందిరానికి ఏ పేరు ఉంది?

 జ. సుధర్మ సభ

111. సముద్ర గర్భంలోని ద్వారక నగర వస్తువులను కార్బన్ పరిశీలనకు పంపగా అవి ఏ మధ్య కాలానికి అని తెలిపింది?

 జ. 10వేల నుండి 3 వేల సం॥ల మధ్యకాలం

112. ద్వారక నిజవిశేషాల ఆధారంగా సముద్ర పురాతత్వ శాస్త్రవేత్త ఎస్.ఆర్.రావ్ రచించిన గ్రంథం ?

 జ. ది లాస్ట్ సిటీ ఆఫ్ ద్వారక

113. నాసా వారు తీసిన ఉపగ్రహ ఛాయాచిత్రములలో భారత ఉపఖండంతో శ్రీలంకను కలుపుతూ ఉన్న మనుష్య నిర్మాణ వారధి పొడవు ఎంత?

 జ. 48 కి.మీ

114. మనుష్య నిర్మాణవారధి ఎక్కడి నుండి ఎక్కడి వరకూ ఉన్నది?

 జ. రామేశ్వరంలోని ధనుష్కోటి నుండి శ్రీలంకలోని తలై మున్నర్ వరకు.

115. పురావస్తు పరిశోధనల ప్రకారం రామ సేతువుగా చెప్పబడుచున్న వారధి ఎన్ని సంవత్సరముల పూర్వం ఉందని అంచనా?

జ.17 లక్షల 50 వేల సం॥ల పూర్వమునది.

116. ప్రపంచంలో అతి ప్రాచీనమైన క్రీ.పూ. 2400 సం॥ల నాటి సింధూ నాగరికతలో ప్రాముఖ్యం కల్గిన ఓడరేవు ఏది?

జ. లోతల్ ఓడరేవు

117. పితృదేవతలకు భక్తి శ్రద్ధలతో శ్రాద్ధవిధిని జరపాలని ఉపదేశిస్తున్న పురాణం ఏది?

 జ. మత్స్య పురాణం

118. శివ, విష్ణు మహత్యములు, చండీహోమము మొదలగు విశేషములు చెప్పబడిన పురాణం ఏది?

 జ. మార్కండేయ పురాణం

119. విష్ణువు యొక్క అవతారము, కృష్ణ చరిత్ర చెప్పబడిన పురాణం ఏది?

 జ. భాగవత పురాణం

120. వర్ణాశ్రమ ధర్మములు, భవిష్యత్ సంగతులు చెప్పబడిన పురాణం ఏది?

జ. భవిష్య పురాణం

121. ధర్మాన్ని రక్షించడం ద్వారా రాజ్యం, స్వర్గం, ఆయువు, కీర్తి, మోక్షం మొదలైనవి సిద్ధిస్తాయని తెలిపే పురాణం ఏది?

జ. బ్రహ్మ పురాణం

122. భారతదేశ భౌగోళిక వర్ణన, ఖగోళశాస్త్రం గూర్చి తెలిపే పురాణం ఏది?

జ. బ్రహ్మాండ పురాణం

123. సృష్టికర్త, సృష్టికి సంబంధించిన విషయాలు అతిథి మర్యాదలు తెలిపే పురాణం ఏది?

జ. బ్రహ్మ వైవర్త పురాణం.

124. విష్ణు ఆరాధన, వ్రతకల్పములు, పుణ్యక్షేత్ర వర్ణన తెలియజెప్పు పురాణం ఏది?

 జ. వరాహ పురాణం

125. శివ, విష్ణు ఆరాధన, భూగోళం, ఋతువర్ణన తెలుపు పురాణం ఏది?

 జ. వామన పురాణం

126. కాలమానం, సౌరమండల వర్ణన తెలుపు పురాణం?

 జ. వాయు పురాణం

127. శివకేశవుల మధ్య భేదం లేదని భోదించే పురాణం?

జ. విష్ణు పురాణం

128. వ్యాకరణం, ఛందస్సు, వైద్యం, లౌకిక ధర్మాలు, జ్యోతిష్యం, ఖగోళం వంటి శాస్త్రములున్న పురాణం?

 జ. అగ్నిపురాణం

129. శివస్తోత్రం, వేదాంగాలు మొదలైనవి వివరించు పురాణం?

జ. నారద పురాణం

130. సత్యనారాయణ స్వామి వ్రతం వంటి అనేకమైన వ్రతాలను తెలిపే పురాణం?

జ. స్కాంద పురాణం

131. శివ మహిమ, శివుని ఉపదేశములు, ఖగోళ, జ్యోతిష, భూగోళ శాస్త్రములు చెప్పబడిన పురాణం?

 జ. లింగపురాణం

132. జనన మరణాలు, పాప పుణ్యములు స్వర్గ నరకముల గూర్చి చెప్పబడిన పురాణం?

జ. గరుడ పురాణం

133. శివ, విష్ణు ఆరాధనతో పాటూ పుణ్య క్షేత్రముల ప్రశస్తి ఉన్న పురాణం?

జ. కూర్మ పురాణం

134. పూజలు, విభూది, ధర్మము వివరించే పురాణం?

జ. పద్మ పురాణం

135. ఛందో లక్షణములను చెప్పడంలో సౌలభ్యం కోసం గణాల పద్ధతిని ప్రవేశపెట్టిన వారు ఎవరు?

 జ. పింగళి మహర్షి

136. కశ్యప ఋషి ప్రణీతమైన శాస్త్రం ఏది?

 జ. శిల్పశాస్త్రం

137. సూపశాస్త్రం (స్వయంపాక శాస్త్రం) అందించినది ఎవరు?

 జ. సుకేశ ప్రణీతం

138. పూల అలంకరణలు, అమరిక, పూల గుత్తుల గూర్చి వివరించిన మాలినీ శాస్త్ర రచయిత ఎవరు?

జ. ఋష్యశృంగ ప్రణీతం

139. ధాతు రూపాంతరణ, రాగిని బంగారంగా మార్చడం మొ॥గు వివరాలనందించిన శాస్త్రం ఏది?

 జ. ధాతు శాస్త్రం, అశ్వనీ కుమార ప్రణీతం.

140. 32 రకాల విషాలు, వాటి గుణాలు, ప్రభావాల గురించి సమస్త విషయాలు తెలిపే 'విషశాస్త్రం' రచన ఎవరిది?

 జ. అశ్వనీ కుమార ప్రణీతం.

141. రత్నాలకు సంబంధించి 24 లక్షణాలు, సహజ-కృత్రిమ రత్నాలు వాటి రూపాల గూర్చి తెలిపే రత్నశాస్త్రం ఎవరి ప్రణీతము?

జ. వాత్సాయన ఋషి

142. 12 రకాల మేఘాలు, 12 రకాల వర్షాలు, 64 రకాల మెరుపులు, 33 రకాల పిడుగులను గూర్చి తెలిపే మేఘశాస్త్రం ఎవరి ప్రణీతం?

జ. అత్రిముని

143. అధర్వ వేదంలోని ఇంజనీరింగ్, అర్కిటెక్చర్ కట్టడాలు, నగర ప్రణాళిక మొ॥గు విషయాలను తెలిపే విద్యను ఏమంటారు?

జ. స్థాపత్య విద్య

144. శాస్త్రములు, అస్త్రములు, ఆయుధముల గూర్చి నకిలీ యుద్ధముల గూర్చి, విస్తృతంగా 4విభాగములుగా చెప్పబడిన ధనుర్వేదం ఎవరిచే చెప్పబడింది?

జ. విశ్వామిత్ర మహర్షి

145. నందికేశ్వర, నారద, హనుమాదులచే చెప్పబడిన సంగీత, నాట్య విద్యను విపులంగా గ్రంథస్థం చేసినది ఎవరు?

జ. భరతముని

146. సంగీత నాట్యాదుల గూర్చి చెప్పే వేదమును ఏ పేరుతో పిలుస్తారు?

జ. గాంధర్వ వేదం

147. ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక విశ్లేషణా సంస్థలైన మెకిన్సే, గోల్డ్‌మాన్ శాక్స్‌ల నివేదిక ప్రకారం భారతదేశం ఏకాలంలో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతుంది అని అంచనా వేసారు?

జ. 2020-2050 మధ్యలో

148. భారతదేశంలో మొత్తం ఎన్ని స్టాక్ ఎక్ఛేంజ్‌లు ఉన్నవి?

జ. 23 (2 నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో కలిసి)

149. ప్రపంచ జనాభా అవకాశముల యొక్క 2022 నివేదిక ప్రకారం భారతదేశంలో 25 సం॥ల కంటే తక్కువ వయస్సు గల యువకుల శాతం ఎంత?

జ. 50% కంటే ఎక్కువ

150. 2020-2023ప్రపంచ స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో భారతదేశం ఎన్నో స్థానంలో ఉంది?

జ. 2వ స్థానంలో

151. ప్రపంచంలో ఏ పండ్ల ఉత్పత్తిలో భారతదేశం మొదటి స్థానంలో ఉన్నది. (2022-2023 ప్రకారం)

జ. మామిడి, అరటి, సపోటా మరియు నిమ్మ

152. 2023 నివేదికల ప్రకారం భారతీయ పారిశ్రామిక వృద్ధిరేటు యొక్క అంచనా ఎంత?

జ. 5.8%

153. ప్రపంచంలోనే అతి తక్కువ ధరలకు అందించే జనరిక్ ఔషదాలు, వ్యాక్సిన్ అందించే దేశం ఏది?

జ. భారతదేశం

154. ఔషదముల తయారీలో ప్రపంచ దేశాలతో భారతదేశం ఎన్నో స్థానంలో ఉన్నది?

జ. 3వ స్థానం

155. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా పేర్కొనునది ఏ రంగం?

జ. వ్యవసాయ రంగం.

156. ఆధునిక భారతదేశ చరిత్రలో భారత రసాయన శాస్త్ర పితామహుడుగా పిలవబడినది ఎవరు?

జ. ప్రఫుల్ల చంద్రరే

157. మెర్కురస్ నైట్రేట్స్ అనే రసాయనం కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త ఎవరు?

జ. ప్రఫుల్ల చంద్రరే

158. ఐన్‌స్టీన్‌తో కలిసి పనిచేసిన ప్రఖ్యాత భారతీయ భౌతిక శాస్త్రవేత్త ఎవరు?

జ. సత్యేంద్రనాధ్ బోస్

159. మొక్కలు కూడా మానవుల లాగే స్పందిస్తాయని వృక్ష శరీర ధర్మ శాస్త్రంపై అనేక పరిశోధనలు చేసిన భౌతిక శాస్త్రవేత్త బోస్ తన సిద్ధాంతమును నిరూపించడానికి తయారు చేసిన పరికరం పేరేమిటి?

జ. రిసోనేట్ రికార్డర్

160. బోస్‌చే కనిపెట్టబడి నేటికీ వినియోగిస్తున్న ఒక వస్తువును 10 మిలియన్ రెట్లు పెద్దదిగా చూపించే పరికరం పేరేమిటి?

జ. కిస్కోగ్రాఫ్

161. 20వ శతాబ్ధపు మేధావులలో గణితశాస్త్రంలో అసామాన్య మేధావిగా ప్రపంచ శాస్త్రజ్ఞులు ప్రశంసించిన భారతీయుడెవరు?

జ. శ్రీ రామానుజం (1887–1920)

162. భారతదేశంలో భౌతికశాస్త్రంలో మొట్టమొదటి నోబుల్ ప్రైజ్ విజేత ఎవరు?

జ. శ్రీ సి.వి.రామన్ (1888–1970)

163. ఆనకట్టలలో ఏర్పరచడానికి ఆటోమేటిక్ వరద గేట్లను రూపకల్పన చేసినది ఎవరు?

జ. శ్రీ ఎమ్.విశ్వేశ్వరయ్య (1861–1962)

164. ప్రపంచ ఆరోగ్య సంస్థచే 'బోదకాలు' నివారణకు ఉపయోగించబడిన 'హెట్రజన్' అనే మందును రూపొందించినది ఎవరు?

జ. శ్రీ యల్లాప్రగడ సుబ్బారావు (1895–1948)

165. భారతీయ అణుపరిశోధనా రంగ రూపశిల్పి ఎవరు?

జ. హోమీ జహంగీర్ బాబా (1909–1966)

166. భారతీయ అంతరిక్ష పరిశోధనలకు విజయములకు పురుషుడెవరు?

 జ. విక్రమ్ అంబాలాల్ సారాబాయ్

167. 1975వ సం॥లో సోవియట్ దేశం నుండి ప్రయోగించిన భారతదేశపు మొదటి ఉపగ్రహం పేరుమిటి?

జ. ఆర్యభట్ట

168. భారతదేశంలో 1923 లోనే రేడియో ట్రాన్స్‌మిటింగ్ స్టేషన్‌ను నెలకొల్పినది ఎవరు?

 జ. శిశిర్ మిత్ర

169. సూర్యుని యొక్క, నక్షత్రాల యొక్క ఉష్ణోగ్రత, వత్తిడిని కనుగొనడానికి ఉపకరించే Ionisation formula ను ప్రతిపాదించిన భారతదేశపు గొప్ప ఖగోళ భౌతిక శాస్త్రవేత్త ఎవరు?

 జ. మేఘనాథ్ సాహ (1893–1956)

170. ఈరోజు భారతదేశంలోని శాస్త్ర, సాంకేతిక పరిశోధనా విభాగములన్ని ఒకే గొడుగు క్రింద పనిచేయడానికి కృషి చేసినది ఎవరు?

జ. శాంతిస్వరూప్ భట్నాగర్

171. ఐన్‌స్టీన్ స్వయంగా తానే జర్మన్ భాషలోకి అనువదించిన 'Planks law and light quantum hypothesis' అనే పరిశోధనా వ్యాసం రచించిన భారతీయ అణు భౌతిక శాస్త్రవేత్త ఎవరు?

 జ. సత్యేంద్రనాథ్ బోస్

172. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన భారతీయ వ్యాపార సంస్థ "టాటా గ్రూప్" ను స్థాపించినది ఎవరు?

జ. జెమ్‌షెడ్ జీ టాటా

173. భారతదేశపు ప్రప్రథమ లగ్జరీ హోటల్స్ తాజ్‌ను ప్రారంభించినది ఏ సంవత్సరం?

 జ. 1902 వ సం॥

174. భారతదేశంలో తొలి సాఫ్ట్‌వేర్ కంపెనీ ఏది?

 జ. TCS

175. ప్రపంచంలో తొలిసారిగా తన పరిశ్రమలలో 8గం॥ల పని వేళలను ప్రారంభించిన సంస్థ ఏది?

 జ. TATA Group

176. ఎన్నో వ్యాపారాలతో పాటూ దేవాలయాల నిర్మాణం, ధార్మిక కార్యక్రమాలు చేస్తున్న బిర్లా గ్రూప్స్ స్థాపించినది ఎవరు?

జ. ఘన శ్యామ్‌దాస్ బిర్లా

177. సాధారణ పెట్రోలు బంకు జీవితం ప్రారంభించి వ్యాపార సామ్రాజ్యాన్ని సృష్టించిన అంబానీ పూర్తి పేరు?

జ. ధీరజ్‌లాల్ హీరాదాస్ అంబానీ

178. 'లా' చదువు మధ్యలో ఆపివేసి 'తాళాలు' తయారు చేయడం మొదలుపెట్టి నేడు అనేక వస్తువులను ఉత్పత్తి చేస్తూ నాణ్యతకు మారు పేరుగా నిలిచిన గోద్రెజ్ సంస్థ ప్రారంభించినది ఎవరు?

జ. ఆర్ధిషిర్ గోద్రెజ్

179. 1981 వ సం॥లో సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రారంభించి 'ఆసియా బిల్‌గేట్స్' గా పిలువబడే సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత ఎవరు?

జ. ఆర్.నారాయణ మూర్తి, ఇన్ఫోసిస్ అధినేత

180. సాధారణ వ్యాపార కుటుంబం నుండి వచ్చి, ఈరోజు ప్రపంచ సాఫ్ట్‌వేర్ రంగంలోనే అతిపెద్ద H/R అందిస్తున్న సంస్థ యయ స్థాపకుడెవరు?

జ. అజిమ్ ప్రేమ్‌జీ

181. అమెరికాలో కాకుండా బయటి నుండి 'IEEE' సాధించిన తొలి సంస్థ ఏది?

జ. WIPRO

182 'రీసెర్చ్' చేసి మందులు తయారు చేసే తొలి భారత ఫార్మా కంపెనీగా 1993లోనే గుర్తింపు పొందిన సంస్థ ఏది?

జ. డా॥ కళ్ళం అంజిరెడ్డి స్థాపించిన Dr.Reddy's Lab

183. పాల ఉత్పత్తిలో భారతదేశంలోనే మొదటి స్థానంలో ఉంచిన అమూల్ సంస్థను ప్రారంభించినది ఎవరు?

జ. వర్గీస్ కురియన్

184. ఎప్పుడు భారతదేశపు తొలిరైలు ప్రారంభమైనది?

జ. 16,ఏప్రిల్ 1853 ప్రస్తుత ముంబయిలో

185. స్వంత రైలు ఇంజన్లు నిర్మించడం భారతదేశం ఎప్పుడు ప్రారంభించింది?

జ. 1895లో

186. భారతదేశంలో మొత్తం ఎన్ని రైల్వే స్టేషన్లు ఉన్నవి?

జ. 7,349

187. భారతదేశంలోనే అతిపెద్ద రైల్వేస్టేషన్ ఏది?

జ. హౌరా జంక్షన్

188. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఎప్పుడు ప్రారంభించబడినది? (ఇస్రో)

జ. 1969

189. భారత తొలివిద్యా విషయక ఉపగ్రహం 'ఎడ్‌శాట్' ని ఎప్పుడు ప్రారంభించారు?

జ. సెప్టెంబర్, 2004

190. 2023 ప్రారంభం నాటికి భారతదేశవ్యాప్తంగా ఎన్ని పోస్టాఫీసులు ఉన్నాయి?

1,59,225

191. ప్రపంచంలోనే తొలి అధికారిక ఎయిర్‌మెయిల్ సర్వీస్ ఎక్కడి నుండి ఎక్కడికి జరిగింది? ఎప్పుడు?

 జ. అలహాబాద్ నుండీ శైనీ వరకు 1911లో

192. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన 'ఆదిత్య హృదయం' అనే సూర్య స్తోత్రమును శ్రీరామునికి ఉపదేశించినది ఎవరు?

 జ. అగస్త్య మహర్షి

193. దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా తమిళనాడులో ప్రసిద్ధి గాంచిన "సిద్ధవైద్యము"న మూల పురుషుడు ఎవరు?

జ. అగస్త్యుడు

194. సృష్టి నిర్మాణంలో బ్రహ్మకు సహకరించిన బ్రహ్మ మానస పుత్రుడెవరు?

 జ. అత్రి మహర్షి

195. త్రిమూర్తులను పసిపాపలను చేసి, మాతృభావంతో వారికి ఆతిథ్యమిచ్చిన తపోనిష్ఠురాలైన ఋషిపత్ని ఎవరు?

 జ. అనసూయ (అత్రిమహర్షి అర్ధాంగి అనసూయ)

196. ఓంకార రహస్యములను ముండకోపనిషత్తు నందు వివరించిన ఋషి ఎవరు?

 జ. అంగీరసుడు

197. బ్రహ్మ హృదయం నుండి జనించి, నవ బ్రహ్మలలో ఒకనిగా ప్రసిద్ధి చెందిన మహర్షి ఎవరు?

 జ. భృగుమహర్షి

198. దశావతారములలో ఒకరైన 'వామన మూర్తి' ఎవరికి జన్మించాడు?

 జ. కశ్యప మహర్షి

199. రాజ భవనములు, దేవాలయములు, సభామందిరములు మొ॥గు వాని నిర్మాణ సంగతులు గల 'శిల్ప' శాస్త్రమును అందించిన మహర్షి ఎవరు?

 జ. కశ్యప

200. ఇక్ష్వాకు వంశ కుల గురువు ఎవరు?

 జ. వశిష్ఠుడు

201. వశిష్ఠుని సతీమణి ఎవరు?

 జ. అరుంధతి

202. గాయత్రీ మంత్ర ద్రష్ట ఎవరు?

 జ. విశ్వామిత్ర మహర్షి

203. వ్యాకరణ శాస్త్ర భాష్యం రచించినవారెవరు?

 జ. పాణిని

204. గౌతమబుద్ధుడు  ఏ కాలమునకు చెందినవాడు?

జ. క్రీ.పూ. 5వ శతాబ్దము

205. గౌతమ బుద్ధుని పూర్వనామం ఏమిటి?

జ. సిద్ధార్థుడు

206. "Light of Asia" అని ఎవరిని పిలుస్తారు?

జ. గౌతమ బుద్ధుని

207. జైనమత స్థాపకుడు ఎవరు?

జ. మహావీరుడు

208. మహావీరుడు ఏ కాలమునకు చెందినవారు?

జ. క్రీ.పూ. 599–527

209. అద్వైత భావనని ప్రపంచానికి పరిచయం చేసినదెవరు?

జ. జగద్గురు 'ఆదిశంకరాచార్య'

210. తమిళుల ఆరాధ్యగ్రంథం 'తిరుక్కురల్' రచించినది ఎవరు?

జ. తిరువళ్ళువర్

211. శ్రీ రామానుజాచార్యులు జీవించిన కాలం ఏది?

జ. 1017–1137

212. 'మానవసేవే మాధవ సేవ' అని ఆచరించి చూపిన లింగధారుల ప్రముఖ గురువు?

జ. బసవేశ్వరుడు

213. ప్రతి ఒక్కరూ తమ పరిధి తెలుసుకుని భగవంతుని శరణు కోరాలి అన్న సన్యాసి ఎవరు?

 జ. మధ్వాచార్యులు

214. శ్రీమద్భాగవత కర్త, సహజకవి శ్రీ పోతన గారి కాలం ఏది?

 జ. 1400–1470

215. తెలుగులో తొలి పదకవితా పితామహుడు ఎవరు?

 జ. అన్నమాచార్యులు

216. నిర్గుణారాధన విధానం ప్రవచించి మానవులందరూ సోదరులని అభిప్రాయపడ్డ ముస్లిం గురువు ఎవరు?

జ. కబీర్‌దాస్

217. సిక్కు మత స్థాపకుడు ఎవరు?

జ. గురునానక్

218. శ్రీకృష్ణుడే పరమ మార్గంగా భావించే 'శుద్ధాద్వైతం' ను ప్రవచించింది ఎవరు?

జ. వల్లభాచార్యులు

219. సూరదాసు రచించిన భక్తి పాటలు ఏ పేరుతో పిలుస్తారు?

జ. సుర్ సాగర్

220. హనుమాన్ చాలీసాను మనకు అనుగ్రహించినది ఎవరు?

జ. తులసీదాస్

221. సంత్ తులసీదాస్‌కు గల మరొక పేరు?

జ. గోస్వామి

222. ఛత్రపతి శివాజీ గురువు ఎవరు?

జ. సమర్థ రామదాసు

223. 'దాశరథీ' శతకం రచించినది ఎవరు?

జ. భద్రాచల రామదాసు

224. కర్ణాటక సంగీతానికి సంబంధించిన గొప్ప వాగ్గేయకారుడెవరు?

 జ. త్యాగరాజు

225. 'ఆర్యసమాజాన్ని' స్థాపించిచది ఎవరు?

 జ. స్వామి దయానంద సరస్వతి

226. విశ్వమంతా వ్యాపించి ఆపన్నులకు అండగా నిలుస్తున్న 'రామకృష్ణ మిషన్' ఎవరి పేరు మీద స్థాపించబడినది?

 జ. శ్రీ రామకృష్ణ పరమహంస

227. భగవంతునికి మనుషులందరూ సమానమేనని ప్రభోదించిన నారాయణగురు (1854–1928) ఏ రాష్ట్రమునకు చెందినవారు?

జ. కేరళ

228. స్వామి వివేకానంద ఎప్పుడు జన్మించారు?

జ. 1863 లో

229. స్వామి వివేకానంద పూర్వనామం ఏది?

జ. నరేంద్ర

230. 'ఉపదేశ సారం' రచించిన తపస్సంపన్నులైన మహర్షి ఎవరు?

జ. రమణ మహర్షి

231. ఉపనిషత్ సారాన్ని ప్రచారం చేయడానికి 'డివైన్ లైఫ్ సొసైటీ' అనునది ప్రారంభించినది ఎవరు?

జ. స్వామి శావానంది

232. తన పాశ్చాత్య శిష్యుల కోసం "సెల్ఫ్ రియలైజేషన్ ఫోలోషిప్" అనే సంస్థను స్థాపించింది ఎవరు?

 జ. పరమహంస యోగానంద

233. పరమహంస యోగానంద తన ఆత్మకథ 'ఒక యోగి ఆత్మకథ' ను ఎప్పుడు ప్రచురించారు?

జ. 1946 లో

234. క్రియాయోగను పరిచయం చేసినది ఎవరు?

జ. పరమహంస యోగానంద

235. నడిచే దేవుడిగా పిలువబడిన కంచీపుర శంకరమఠం పీఠాధిపతులు ఎవరు?

జ. శ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారు?

236. 2017 'NRI' అనగా విదేశములలో స్థిరపడ్డ భారతీయుల సంఖ్య ఎంత?

జ. 13.5 మిలియన్స్

237. 1983 వ సం॥లో భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతి పొందినది 'NRI' ఎవరు?

జ. సుబ్రహ్మణ్యం చంద్రశేఖర్

238. మనిషికి ఆర్థిక స్వేచ్ఛ ఉండాలంటూ ఆర్థిక శాస్త్రవేత్త అమర్త్యసేన్ తయారు చేసిన ఆర్థిక సూచికలను ఏమని అంటారు?

జ. Human Development Index

239. 1998వ సం॥లో ఆర్థిక శాస్త్రంలో నోబుల్ బహుమతి పొందినది ఎవరు?

జ. అమర్త్యసేన్

240. 1968వ సం॥లో వైద్యరంగంలో హరగోవింద్ ఖురానా గార్కి నోబుల్ బహుమతి ఎందుకు లభించింది?

 జ. జెనెటిక్ కోడ్ విశ్లేషనకు

241. 2001 నాటికి నోబుల్ సాహిత్య రంగంలో బహుమతి పొందిన భారతీయ సంతతికి చెందిన బ్రిటీష్ నవలా రచయిత ఎవరు?

జ. నయిపాల్

242. ప్రపంచంలో మొట్టమొదటి ఇ-మెయిల్ సర్వీస్ ను ఉచితంగా అందించిన హాట్‌మెయిల్ సృష్టికర్త ఎవరు?

జ. సబీర్ భాటియా

243. ప్రపంచ చరిత్రలో అత్యంత పురాతనమైన క్రీ.పూ.700 సం॥ల కాలంలోనే వర్ధిల్లిన విశ్వవిద్యాలయం ఏది?

జ. తక్షశిల

244. విశ్వవిద్యాలయాలకు తలమానికమైన క్రీ.శ 5 నుండి 12వ శతాబ్దం వరకు మహా విద్యాపీఠంగా విరాజిల్లిన విశ్వవిద్యాలయం ఏది?

జ. నలంద

245. నలంద విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేసిన చైనాదేశ పర్యాటకుడు ఎవరు?

 జ. హ్యూయాన్ సాంగ్

246. ప్రఖ్యాత నలంద విశ్వవిద్యాలయం 1194 వ సం.లో ఎవరివల్ల అగ్నికి ఆహుతి గావించబడినది?

 జ. భక్తియార్ ఖిల్జి

247. ప్రాచీన గ్రంధాలయములను ఏమని పిలిచేవారు?

 జ. సరస్వతీ భాండార్ లేదా పుస్తక భాండార్

248. క్రీ.శ 15 వ శతాబ్దం నుండి 45 వేల తాళపత్ర గ్రంధములు, చిత్రపటములు, విదేశీ పుస్తకములు మొ॥గు అనేక గ్రంధములను కలిగియుండి, నేటికీ మనకు మిగిలియున్న విశిష్ఠమైన గ్రంధాలయం ఏది?

 జ. సరస్వతీ మహల్ – తంజావూరు

249.ప్రపంచంలోన మానవ చరిత్రలో ప్రాచీనమైన భాష సంస్కృతం. నేటికీ వర్ధిల్లుతున్న సంస్కృతమునకు కారణమైన గ్రంధం ఏది?

 జ.'అష్టాధ్యాయి' అను సంస్కృతం వ్యాకరణ గ్రంధం

250. 'అష్టాధ్యాయి' అను సంస్కృతం వ్యాకరణ గ్రంధం రచయిత ఎకరు?

 జ. పాణిని

251. ఎందరో కంప్యూటర్ శాస్త్రజ్ఞులు గుర్తించిన విషయమును బట్టి కంప్యూటర్ లో ఉపయోగించు ఏ అంశం పాణిని రచించిన వ్యాకరణసూత్రములతో పోలి ఉంది?

 జ. బ్యాకస్ నార్మల్ ఫామ్

252. 4168 సూత్రములతో సంస్కృత భాషను పరిపుష్టం చేసి భాషను ఒక శాస్త్రంగా అభివృద్ధి చేసిన 'పాణిని' ఏ కాలమునకు చెందిన వారు?

 జ. క్రీ.పూ. 520

253. స్థానిక విద్యలుగా ఉన్న అరబిక్, సంస్కృతములను కాదని.. ఆంగ్లభాషను విస్తృత పరిచేందుకు చేసిన మెకాలే కుట్రను వ్యతిరేకించినది ఎవరు?

జ. ఆనాటి విద్యా కార్యదర్శి అయిన శ్రీమాన్ ప్రిన్సెస్

254. భారతీయ విద్యావిధానమును విభజించి, వర్ణవ్యస్థల మధ్య వైషమ్యములను పెంచి సమాజపతనమునకు దారితీసిన చర్యలకు కారణమైన ఆంగ్లేయుడు ఎవరు? ఎప్పుడు?

 జ. లార్ట్ వెల్లస్లీ, 1800వ సం॥లో

255. ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన విద్యావిధానం కేవలం ఋణాత్మక విద్యావిధానమని ఇది మృత్యువు కంటే ఘోరమైనదని అభివర్ణించినది ఎవరు?

 జ. స్వామి వివేకానంద

256. భారతదేశంలోని విద్యావిధానం చూసి తమ దేశాలలో మ్యూచువల్ ట్యూషన్ సిస్టమ్ ను ప్రవేశపెట్టిన ఆంగ్లేయుడెవరు?

 జ. ఆండ్రూ బెల్

257. కంబోడియా దేశంలో ఉన్న ప్రపంచంలోనే అతి పెద్ద దేవాలయం ఏది?
జ.అంఖూర్ వాట్

258. 'సర్ విలియమ్ జోన్స్' రచించిన ఏషియన్ రీసెర్చర్స్ గ్రంధం ఆధారంగా పెరూ దేశంలోని 'INCA' జాతి వారు వారిని రాముని వారసులుగా భావిస్తూ నిర్వహించే పండుగ పేరు ఏమిటి?
జ. రామ సిత్వా

259. ప్రాచీన భారతీయ ఖగోళ శాస్త్ర గ్రంధాలనుఉ పరిశీలిస్తే లాటిన్ అమెరికా దేశాలను ఏమని పిలవడం కనబడుతుంది?
 జ. 'పాతాళ దేశాలు'

260. 'సూర్యసిద్ధాంతం' అను గ్రంధమును రచించినది ఎవరు?
 జ. మయుడు

261. సింధూనాగరికత ప్రాంతంలో ఏ గ్రహ సంచారం ప్రకారం కాలగణన చేసే పద్ధతి ఉండేది?
 జ. గురు గ్రహం

262. మయ సంతతి ప్రజలు ఏ గ్రహ సంచారం ప్రకారం కాలగణన చేసేవారు?
జ. శుక్ర గ్రహం

263. ది విజ్డమ్ ఆఫ్ ఇండియా అండ్ చైనా అనే పుస్తకంలో ఒక నాడు భారతదేశం చైనాకు గురుస్థానంలో ఉండేదని అభిప్రాయపడిన చైనా దేశీయుడెవరు?
జ. లిన్ యు తుంగ్

264. మహాభారతంలో చీనీయులు ఎవరి రాజ్యంలో కనిపిస్తారు?
 జ. ప్రాగ్జ్యోతిష రాజ సైన్యం

265. క్రీ.శ. 522 లో కంచి నుంచి వచ్చిన ఓ బ్రాహ్మణుడు ఆనాటి చీనా రాజవంశమైన లియాంగ్ – నుతి సామ్రాజ్యంలోని బౌద్ధ భిక్షువులకు నేర్పించిన ఆయుధరహిత యుద్ధవిద్య పేరు ఏమిటి?
 జ. కలరి పట్టు

266. చరిత్రకారుల పరిశీలన ప్రకారం అలెగ్జాండర్ కు ముందే భారతదేశంలోని 'తక్షశిల'ను సందర్శించి విద్యాభ్యాసం చేసిన గ్రీకువిద్యావేత్త?
జ. పైథాగరస్

267. పైథాగరస్ కన్నా ముందే భారతదేశం వచ్చి జ్యోతిష, భూగోళ , ఖగోళ శాస్త్రములను అభ్యసించిన ఫ్రెంచ్ తత్వవేత్త ఎవరు?
జ. వోల్టేర్

268. గ్రీకు తత్వవేత్తలు ఎవరి సాంఖ్య సిద్ధాంతం లో ప్రభావితులైనారని స్వామి వివేకానంద తన ప్రసంగాలలో చెప్పారు?
జ. కపిల మహాముని

269. అలెగ్జాండర్ ప్రతినిధి ఉన్న సెల్యూకస్ ఆ తరువాత ఎవరితో జరిగిన యుద్ధంలో ఓటమి పాలయ్యాడు?

 జ. చంద్రగుప్తునితో

270. గణపతి బొమ్మ కలిగిన కరెన్సీనోటును ఉపయోగిస్తున్న దేశం ఏది?

 జ. ఇండోనేషియా

271. మా ప్రజల నరనరాన భారతీయ వారసత్వం ప్రవహిస్తూ ఉంది అన్న ఇండోనేషియా మొదటి అధ్యక్షుడు ఎవరు?

 జ. సుకర్నో

272. సింగపూర్ అనే నేటి ప్రాంతాన్ని స్థాపించిన రాజవంశం వారు ఎవరు?

జ. 4వ శతాబ్దం నుండి 7వ శతాబ్దం వరకూ సుమిత్రా దీవులను పరిపాలించిన శ్రీ విజయరాజవంశం

273. ఆలయాల ద్వీపం అని దేనికి పేరు?

జ. బాలి దేశానికి

274. శిలా శాసనముల ద్వారా తెలుస్తున్న వివరముల ప్రకారం మనుమడు చే పరిపాలించబడి వరుణద్వీపంగా పిలువబడిన ద్వీపం?

 జ. బ్రూనై ద్వీపం

275. ఆనాటి కాంబోజ దేశం ప్రస్తుతం ఏ పేరుతో పిలువబడుచున్నది?

 జ. కాంబోడియా

276. ప్రపంచంలోని అతి పెద్ద హిందూ దేవాలయం ఎక్కడ ఉంది?

 జ. కాంబోడియా లో

277. క్రీ. శ 9వ శతాబ్దంలో నిర్మించిన అతిపెద్ద దేవాలయం అంగూర్ వాట్ ఎవనిచే నిర్మించబడినది?

 జ. సూర్యవర్మ –2 అనే కాంబోజరాజు

278. రామాయణం యొక్క ప్రభావం ఎక్కువగా ఉన్న బర్మాను పూర్వం ఏమని పిలిచేవారు?

 జ. ఇంద్రద్వీపము

279. మనువు చిత్రపటం ఉండి దాని క్రింద 'మానవులకు అతి విలువైన న్యాయసూత్రములు ప్రసాదించిన మొట్టమొదటి మేథవి' అని ఏదేశ అసెంబ్లీ భవనంలో ఉంది?

 జ. ఫిలిప్పైన్స్ దీవులు

280. పూర్వం 'శయం దేశం' గా పిలవబడి కౌండిన్యగోత్రశ్యులు జయించి పరిపాలించినట్లు చారిత్రక ఆధారాలు లభించిన దేశం ఏది?

జ. థాయ్‌ల్యాండ్

281. మలేషియా సైన్యాధ్యక్షుణ్ణి ఏ పేరుతో పిలుస్తారు?

 జ. లక్ష్మణ

282. చంపాదేశం అను ప్రాచిన నామం గల వియత్నాం యొక్క రాజ్యస్థాపకుడు ఎవరు?

జ. శ్రీమర

283. భారతదేశం జపానుకు సాంస్కృతికంగా తల్లివంటిది అని వ్యాఖ్యానించిన ప్రొఫెసర్ ఎవరు?

జ. హెచ్.నకమోద

284. భారతదేశమును జపనీయులు ఏమని అంటారు?

జ. తెంజికు

285. ఎక్కువమంది ప్రజలు భారతీయ జన్యునిర్మాణం కలిగిఉన్నారని ఇటీవల కనుగొనబడిన 'కొరియా' ను పూర్వం ఏ పేరుతో పిలిచేవారు?

జ. ఖాయా దేశము

286. రష్యాలోని ఏ సరస్సు వద్ద ఋషిపుంగవులు తపస్సు చేసారని ప్రతీతి?

జ. వైఖల్ సరస్సు

287. 'అష్టాంగ హృదయము' అనే వాగ్భటుడు రచించిన ఆయుర్వేద గ్రంథాన్ని జాతీయ వైద్యవిద్యగా గౌరవిస్తారు?

జ. సైబీరియా

288. ఎక్కడ లభించిన భారతీయ టెర్రకోట కుండలు – కూజాలు క్రీ.పూర్వమే భారత్ – ఈజిప్ట్ మధ్య ఉన్న సంబంధాలను సూచిస్తున్నాయి?

జ. సుమేర్

289. పత్తి చెట్టును మనం ఏ పేరుతో పిలుస్తాం?

జ. కార్పాస

290. ఈజిప్టు పురాణాలు భారత వేదాధారంగా ఏర్పడినవే అన్న పాశ్చాత్యుడు ఎవరు?

జ. మ్యాక్స్ ముల్లర్

291. క్రీ.శ 23 నాడు రోమనులు మన ఏ నూనెను వాడేవారు?

జ. సీసమ్ (కుసుమ నూనె)

292. యుద్ధ సమయంలో రాజ్యంలోని ఇతర పౌరులకు ఏ ఇబ్బందీ ఉండేది కాదని గ్రామీణ జీవనం నిరాటంకంగా జరిగేదని, భారత యుద్ధనీతి యొక్క విలక్షణతను కొనియాడిన గ్రీకు చరిత్రకారుడెవరు?

జ. మొగస్తనీస్

293. ధనుర్వేదం ఎన్నిరకముల ఆయుధాలను తెలుపుతుంది?

జ. 4రకములు

294. పలురకముల అగ్నిబాణములను గురించి వివరించినది ఎవరు?

జ. కౌటిల్యుడు

295. అగ్నిబాణములు, ఫిరంగి మందు తయారీ గూర్చిన వివరములు ఏ గ్రంథంలో ఉన్నాయి?

జ. శుక్రనీతి

299. ప్రపంచంలో మరెక్కడా కనిపించని తర్కశాస్త్రం అందించినది ఎవరు?

జ. గౌతమ మహాముని

300. న్యాయ శాస్త్రంతో పాటు చదివే 'వైశేషిక శాస్త్రం' రచించినది ఎవరు?

జ. కణాదుడు

301. అర్థం అనగా మనుషులు నివశించే భూమి, ఆ భూమిని సంపాదించి పాలించే విధివిధానాలను బోధించే శాస్త్రం 'అర్థశాస్త్రం'. క్రీ.పూ. 4–3 శతాబ్దముల కాలంలోనే అర్థశాస్త్రమును రచించినది ఎవరు?

జ. చాణక్యుడు గా పిలవబడే కౌటిల్యుడు

302. చాణక్యుని అర్థశాస్త్రం యొక్క పూర్తి పాఠం మనకు ఎప్పుడు లభించింది?

 జ. 1909 వ సం॥లో

303. అర్థశాస్త్రంలో మొత్తం ఎన్ని అధికరణలు ఉన్నవి?

జ. 15

304. ఋగ్వేదంలో ప్రజాస్వామ్య దేవతగా కీర్తింపబడినది ఎవరు?

జ. సమజ్ఞాన అను దేవత

305. బుద్ధుని కాలంలో భారతదేశం నిండా ఏ రాజ్యములు ఉండేవి?

జ. గణ రాజ్యములు ( రూల్ బై మెనీ)

306. గ్రామ సంఘాల ఎన్నిక, అభ్యర్థుల అర్హత, అనర్హతలు, నచ్చని వారిని వెనక్కి పిలిపించే విధానం (రీకాల్) ఇలా ఉన్నో విషయాలు ఉన్న 100 సం॥ల క్రితం నాటి శాసనములు కల సుందర వరద దేవాలయం ఎక్కడ ఉంది?

 జ. కంచి నగరం సమీపంలోని ఉత్తర మీరూర్

307. అర్థశాస్త్రమును ఏ వేదానికి ఉపవేదంగా పరిగణిస్తారు?

 జ. అధర్వణ వేదానికి

308. వాస్తుశాస్త్రం, స్తపత్యవేదం ఏ వేదంలోని భాగం?

జ. అధర్వణ వేదం

309. భారత విజ్ఞానం మానవడు గృహాన్ని ఒక చేతన వస్తువుగా పరిణించి ప్రభోదించిన శాస్త్రం ఏది?

జ. వాస్తుశాస్త్రం

310. యోగ సూత్రాల ద్వారా ఈ యోగ విద్యను మనకు అందించినది ఎవరు?

జ. పతంజలి మహర్షి

311. మంత్రం అనగా ఏమిటి?

ජ. నిర్ణిత ధ్వనుల సమూహము

312. సాముద్రిక శాస్త్రం ఎవనిచే చెప్పబడినది?

ජ. సముద్రునిచే

313. మన ప్రాచీన భారతీయులు దేని ఆధారంగా చేసుకుని కాలగణన చేసి గ్రహగతులు నిర్ణయించారు.

జ. సూర్యకాంతిని

314. జ్యోతిష్య శాస్త్రం సంసారమనే సముద్రాన్ని దాటేందుక 'దిక్సూచి' వంటిది అన్నదెవరు?

జ. వరాహమిహురుడు

315. శివపార్వతుల సంభాషణగా సిద్ధులందించిన విజ్ఞాన నిధిని ఏమంటారు?

జ. నాడీ జ్యోతిష్యం

316. 216 అడుగుల ఎత్తైన గోపురం మీద దాదాపు 81 టన్నుల ఏకశిలా శిఖరం నిర్మించిన ఆనాటి శిల్పులచతురత, నిపుణత చోళుల దక్షతలకు రూపమైన ఆలయం ఏది?

జ. బృహదీశ్వరాలయం

317. 61 మీటర్ల ఎత్తైన గోపురం కలిగి, సప్తస్వరాలు పలికించే రాతిస్తంభాల శిల్పాలు గల దేవాలయం ఏది?

జ. మధురై మీనాక్షి దేవాలయం

318. 1212 రాతి స్తంభాలతో ప్రపంచంలోనే అతి పొడవైన దేవాలయ మండపం ఏది?

జ. రామేశ్వరం మండపం

319. 10వ శతాబ్దానికి చెందిన ఎత్తైన జైనశిల్పం 'గోమతేశ్వరుడు' ఎచట ఉంది?

జ. కర్నాటకలోని శ్రావణ బెళగొళలో

320. అపురూప చిత్రకళకు ప్రసిద్ధి చెందిన బేలూరులోని చెన్నకేశవ దేవాలయంలోని శిల్పకళను ఏమంటారు?

జ. హొయెసిల

321. కోణార్కే సూర్యదేవాలయం ఏ కాలమునకు చెందినది?

జ. 12వ శతాబ్దానికి

322. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని 85 దేవాలయాల సముదాయంగా నిర్మించబడిన ఖజరహో దేవాలయం ఎప్పుడు నిర్మించబడింది?

జ. క్రీ.శ. 950 – 1050

323. ప్రపంచ ప్రఖ్యాత ప్రాచీన భారతీయ చిత్రకళా నిపుణుడు ఎవరు?

జ. రాజా రవివర్మ

324. భారతీయ నాట్యశాస్త్రమునకు మూలం ఏది?

భరతుని నాట్యశాస్త్రం

325. నాట్యశాస్త్రం యొక్క రచనకాలం ఏది?

జ. క్రీ.పూ. 5వ శతాబ్దం

326. దక్షిణ భారతదేశపు నాట్యరూపంగా ప్రసిద్ధి గాంచినది ఏది?

జ. భరతనాట్యం

327. ఆంధ్రుల సాంస్కృతిక  వైభవానికి చిహ్నమైన నృత్యరీతి ఏది?

 జ. కూచిపూడి

328. కేరళ రాష్ట్రమునకు చెందిన నాట్యరూపం ఏది?

జ. కధాకళి

329. కేరళలో 16వ శతాబ్దంలో ప్రాచుర్యం ఉండే స్వాతి తిరునాళ్ అనే రాజుచే ప్రోత్సహించబడిన నృత్యరీతి ఏది?

జ. ఒడిస్సీ

330. రాధాకృష్ణులు, గోపికల కధాంశాలను ఇతివృత్తాంతంగా మణిపూర్‌లో ప్రచారంలో ఉన్న నాట్య రీతి ఏది?

 జ. మణిపురి

331. ఉత్తర దేశంలో ప్రసిద్ధిగాంచిన జానపద నృత్యరీతి?

జ. యక్షగానం

332. వేదాలలో గానయోగ్యమైన వేదం ఏది?

 జ. సామవేదం

333. గానకళకు పునాది ఏది?

సప్తస్వరములు

334. సప్తస్వరములకు ఎన్ని స్వరస్థానములు కలవు?

12

335. స్వరలిపి గురించి తెలుపబడిన చంధశాస్త్రం రచించినది ఎవరు?

 జ. పింగళుడు

336. పురాణ ఇతిహాసములలో ఆదికావ్యంగా చెప్పబడినది ఏది?

 జ. రామాయణం

337. రామాయణంలోని శ్లోకాలు ఏ ఛందస్సులో ఉంటాయి?

జ.అనుష్టుప్

338. వ్యాస భగవానునిచే రచింపబడి పంచమవేదంగా కొనియాడబడుచున్న గ్రంథం ఏది?

జ. మహాభారతం

339. సంస్కృతంలో రాజనీతిని చిన్న చిన్న కథల రూపంలో పంచతంత్ర అందించినది ఎవరు?

జ. విష్ణుశర్మ

340. యూరోపియన్ భాషలలో అనువదించబడిన పంచతంత్రం ఏ పేరుతో పిలువబడుచున్నది?

 జ. పెబల్స్ ఆఫ్ విన్‌పాయ్

341. ప్రఖ్యాతి పొందిన, సంస్కృతంలోకి అనువదింపబడిన జాతక కథలు మొదట ఏ భాషలో రచించబడినది?

 జ. పాళీ భాష

342. 1000 కి పైగా కథలు ఉన్న 'బృహత్కథ' సోమదేవునిచే సంస్కృతంలో ఏ పేరుతో అనువదించబడినది?

జ. కథాసరిత్సాగరం

343. సున్నితమైన సంస్కృత రచనా వైశిష్ట్యం కలిగి ఉపమానరచనలో అందెవేసిన చేయిగా పేరొందిన సంస్కృత కవి ఎవరు?

జ. కాళిదాసు

344. కేరళకు చెందిన ఏ వంశస్థులు వంశపారంపర్యంగా ఇప్పటికీ సంస్కృత నాటకాలనే ప్రదర్శిస్తున్నారు?

జ. చాక్యార్ వంశస్థులు

345. మనసును ఏదైనా ఒక అంశం మీద కేంద్రీకరించడం ఏకాగ్రత దీనిని ఏమని కూడా అంటారు?

జ. అవధానం

346. ఋగ్వేద కాలంలో స్త్రీ ఋషులను ఏమనేవారు?

జ. ఋషికలు

347. క్రీ.శ.2వ శతాబ్దంలో శాతవాహనుల సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాణి ఎవరు?

జ. నాగనిక

348. 16వ శతాబ్దంలో బుందేల్‌ఖంజడ్ సంస్థానాన్ని ఏలిన యువతి యువతి ఎవరు?

జ. రాణి దుర్గావతి

349. మహమ్మద్ గోరీ – సైన్యాధ్యక్షుడైన కుతుబుద్దీన్ వంటి వారిని ఓండించిన ధీశాలి ఎవరు?

జ. రాణి కరుణా దేవి

350. 'మధుర'ను పరిపాలించిన తెలుగు రాణి ఎవరు?

జ. గణపాంబ

351. 13వ శతాబ్దంలో పేరెన్నికగన్న, 1236 తరువాత 4సం॥లు ఢిల్లీ పీఠంపై కూర్చుని రాజ్యపాలన చేసిన తొలి మహిళ?

జ. రజియా సుల్తానా

352. తన భర్త మరణానంతరం మరాఠా రాజ్యాన్ని పరిపాలించిన మహారాష్ట్రకు చెందిన వీరవనిత ఎవరు?

జ. అహల్యాబాయి

353. తన భర్తను చెర నుంచి విడిపించిన, బెంగాల్ ప్రాంతంలో సంస్కృత అభివృద్ధికి కృషిచేసినది ఎవరు?

జ. చంద్రప్రభ

354. చెరకు నుండి పంచదార తయారుచేయడం కనుగొన్నది ఎవరు?

జ.భారతీయులు

355. నీ దృష్టి ఎలా ఉంటుందో, నీ సృష్టి అలా ఉంటుంది. అందరం కలిసి ఆలోచిద్దాం, అందరం సమంగా బ్రతుకుదాం అనే వేదం యొక్క ప్రధాన ఉద్దేశ్యముకు వాక్యరూపం ఏది?

జ. వసుదైక కుటుంబం.

# రామాయణం బిట్ బ్యాంక్

(ఆం.ప్ర. 2023–24 విద్యాసంవత్సరం
10వ తరగతి తెలుగు ఉపవాచకం ఆధారంగా)

1) “రామో విగ్రహవాన్ ధర్మ: సత్యధర్మ పరాక్రమ:” అన్న మహితోక్తిని పలికినది ఎవరు?
జ) మారీచుడు.

2) రామాయణమును రచించిన కవి వాల్మీకి ఏమని కీర్తింపబడినారు?
జ) ఆదికవి.

3) రామాయణమునకు ఇతర పేర్లు ఏవి?
జ) పౌలస్త్యవధ, సీతాయాశ్చరితం.

4) శ్రీమద్రామాయణములోని శ్లోకములు ఎన్ని?
జ) 24000.

5) వాల్మీకి రామాయణం ఏ ఛందస్సులో ఉన్నది?
జ) అనుష్టుప్.

6) వాల్మీకి మహర్షి తమసానది ఒడ్డున ఎవరిని చూచాడు?
జ) క్రౌంచ పక్షులను.

7) కోసలదేశం ఏ నదీ తీరమున ఉన్నది?
జ) సరయూ నది.

8) అయోధ్యా నగరమును నిర్మించినది ఎవరు?
జ) మనువు.

9) కోసల దేశమును పరిపాలిస్తున్నది ఎవరు?
జ) దశరధ మహారాజు.

10) దశరధ మహారాజు ఏ వంశమునకు చెందినవారు?
జ) సూర్యవంశం.

11) దశరధ మహారాజు యొక్క కుల గురువులు (ప్రధాన పురోహితులు) ఎవరు?
జ) వశిష్ఠ, వామదేవులు.

12) దశరధుడు సంతాన ప్రాప్తి కోసం ఏ యాగం చేయ సంకల్పించెను?
జ) అశ్వమేధ యాగం.

13) ఋష్యశృంగుడు ఎవని కుమారుడు?
జ) విభాండక మహర్షి.

14) దశరథునికి ఋష్యశృంగుడు సూచించిన యాగం?
జ) పుత్రకామేష్ఠి

15) శ్రీరాముడు ఎవరికి జన్మించాడు?
జ) కౌసల్య

16) భరతుడు ఎవరికి జన్మించాడు?
జ) కైకేయి.

17) లక్ష్మణుడు, శత్రుఘ్నుడు ఎవరికి జన్మించారు?
జ) సుమిత్రకు.

18) శ్రీరాముడు ఎప్పుడు జన్మించెను?
జ) చైత్రశుద్ధ నవమి.

19) విశ్వామిత్రుడు తలపెట్టిన యజ్ఞానికి విఘ్నాలు కలిగిస్తున్నది ఎవరు?
జ) మారీచ, సుబాహులు.

20) విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు ఏ విద్యలు ఉపదేశించాడు?
జ) బల, అతిబల.

21) "కౌసల్యా సుప్రజారామా పూర్వాసంధ్యా ప్రవర్తతే... " అంటూ రాముణ్ణి మేలుకొల్పింది ఎవరు?
జ) విశ్వామిత్రుడు.

22) పుట్టుకతోనే వేయి ఏనుగుల బలం గల యక్షిణి ఎవరు?
జ) తాటకి.

23) మారీచుడు ఎవరి కుమారుడు?
జ) తాటకి.

24) తాటకి వధకు శ్రీరాముడు ఏ విద్యను ఉపయోగించాడు?
జ) శబ్దవేధి.

25) రాముడు మారీచునిపై ఏ అస్త్రము ప్రయోగించెను?
జ) శీతేషువు.

26) సుబాహుని ఏ అస్త్రంతో రాముడు వధించెను?
జ) ఆగ్నేయాస్త్రం.

27) మిథిలా నగరమునకు రాజు ఎవరు?
జ) జనక మహారాజు.

28) పాతాళంలో బూడిద కుప్పలై పడిఉన్నది ఎవరు?
జ) సగరపుత్రులు.

29) గంగను పాతాళం వరకూ తీసుకునివెళ్ళడంలో సఫలుడైనది ఎవరు?
జ) భగీరథుడు.

30) గౌతమాశ్రమంలో కాలుమోపిన శ్రీరాముని వలన ఎవరికి శాపవిముక్తి కలిగినది?
జ) అహల్య కు.

31) అహల్య గౌతముల పెద్ద కుమారుడు ఎవరు?
జ) శతానందుడు.

32) జనకుని వద్దనున్న ఏ ధనుస్సును దీర్ఘకాయులు, బలిష్టులైన 5000మంది అతికష్టంపై తీస్కునివచ్చారు?
జ) శివధనుస్సు.

33) సీతకు ఆ పేరు ఎలా వచ్చింది?
జ) నాగటి చాలున దొరికినందువలన.

34) లక్ష్మణుని భార్య పేరు ఏమిటి?
జ) ఊర్మిళ.

35) భరత శత్రుఘ్నుల భార్యలైన మాండవి, శృతకీర్తులు ఎవరి సంతానము?
జ) కుశధ్వజుని.

36) క్షత్రియ నిర్మూలనకు కంకణం కట్టుకున్నది ఎవరు?
జ) పరశురాముడు.
37) కైకేయి వెంట వచ్చిన అరణపుదాసి ఎవరు?
జ) మంథర.

38) వనవాసమునకు పయనమైన శ్రీరాముడు ముందుగా ఏనదీ తీరమునకు చేరుకున్నాడు?
జ) గంగానది.

39) గుహుడు ఏ ప్రదేశమునకు రాజు?
జ) శృంగిబేరపురము.

40) గుహుని సహకారంతో గంగను దాటిన రామలక్ష్మణులు ఎవని ఆశ్రమమునకు చేరుకున్నారు?
జ)  భరద్వాజ మహర్షి.

41) ఆశ్రమమునకు అనువైన ఏ ప్రదేశమును భరద్వాజ మహర్షి సూచించాడు?
జ)  చిత్రకూటం.

42) దశరథుని దేహాన్ని ఎచట భద్రపరిచారు?
జ)  ఒక తైల ద్రోణిలో.

43) శ్రీరామ పాదుకలతో భరతుడు మొదట ఎచటకు చేరెను?
జ)  నందిగ్రామం.
44) భరతునికి పాదుకలు ఇచ్చిన అనంతరం సీతారాములు ఎచటకు వెళ్ళిరి?
జ)  అత్రిమహర్షి ఆశ్రమమునకు.

45) ఎక్కడ ఎలా ప్రవర్తించాలో తెలుసుకొనుటను ఏమంటారు?
జ)  ఉచితజ్ఞత.

46) రామలక్ష్మణులకు శరభంగ మహర్షిని దర్శించుకోమని చెప్పిన గంధర్వుడెవరు?
జ)  తుంబురుడు.

47) తుంబురుడు అను గంధర్వుడు ఏ రాక్షసనామంతో పిలువబడెను?
జ)  విరాధుడు.

48) శరభంగ మహర్షి సీతారామలక్ష్మణులకు ఎవని దర్శించుకోమని సూచించెను?
జ)  సుతీక్ష్ణ మహర్షి.

49) పేరుతెలియని వ్యక్తులను ఏమని సంబోధిస్తారు?
జ)  అగస్త్యభ్రాత.

50) వింధ్యపర్వత గమనాన్ని అణచినది ఎవరు?
జ)  అగస్త్యుడు.

51) పంచవటి చేరే దారిలో రామలక్ష్మణులు కలసిన పక్షి ఎవరు?
జ)  జటాయువు.

52) పంచవటిలో శ్రీరాముడు పురాణకథా ప్రసంగంలో ఉండగా అచటకు వచ్చిన రావణుని చెల్లెలు ఎవరు?
జ)  శూర్పణఖ.

53) ఎవరితో పరిహాసం పనికిరాదు?
జ)  క్రూరులైన దుష్టులతో.

54) ముక్కుచెవులు తెగిపడ్డ శూర్పణఖ ముందు ఎవరివద్దకు వెళ్ళినది?
జ) సోదరుడైన ఖరునివద్దకు.

55) ఖరదూషణులు ఎంతమంది రాక్షసులతో రామునిమీదకు దండెత్తినారు?
జ) 14000 మంది.

56) రామునిభార్య అయిన సీతను అపహరించమని రావణునికి సూచించిన రాక్షసుడెవరు?
జ) అకంపనుడు అను గూఢచారి.

57) సీతాపహరణ ఆలోచన విరమించుకోమని రావణునికి చెప్పిన రాక్షసుడెవరు?
జ) మారీచుడు.

58) రామలక్ష్మణులు లేని సమయములో దశకంతుడు ఏ రూపంలో సీతవద్దకు వచ్చెను?
జ) సన్యాసి.

59) రావణుని నిరాకరించిన మహాసాధ్వి సీతను లంకలో ఎచట ఉంచినారు?
జ) అశోక వనంలో.

60) జటాయువునకు దహనసంస్కారములు చేసాక రామలక్ష్మణులు దండకారణ్యం నుండి ఎచటకు వచ్చెను?
జ) క్రౌంచారణ్యమునకు.

61) సీతాదేవి దొరికే ఉపాయాన్ని శ్రీరామునికి చెప్పినది ఎవరు?
జ) కబందుడు.

61) కబందుడు సూచించిన మార్గంలో ప్రయాణిస్తూ రామలక్ష్మణులు ఏ సరస్సు ఉన్న ప్రాంతమునకు చేరిరి?
జ) పంపా సరస్సు.

62) పంపానదీ తీరాన దొరికే పండ్లు శ్రీరామునకు సమర్పించి తన జన్మధన్యమైనట్లు భావించిన సాధ్వి ఎవరు?
జ) శబరి.

63) ఋష్యమూక పర్వతం నుండి రామలక్ష్మణులను చూసినది ఎవరు?
జ) సుగ్రీవుడు.

64) రామలక్ష్మణులకు సుగ్రీవుడు తమతో స్నేహాన్ని కోరుకుంటున్నారని తెల్పినది ఎవరు?
జ) హనుమంతుడు.

65) లక్ష్మణుడు సీతమ్మ జారవిడిచిన నగలమూటలోని ఏ ఆభరణములను గుర్తించెను?
జ) కాలి అందెలు.

66) ఎవరి శాపంవలన 'వాలి' ఋష్యమూక పర్వతం పైకి రాలేదు?
జ) మతంగముని.

67) ఒకే రూపంలో ఉన్న వాలిసుగ్రీవులలో సుగ్రీవుని గుర్తించడానికి అతను వేసుకున్న మాల ఏది?
జ) నాగకేసరి పూలత.

68) కిష్కిందకు యువరాజుగా పట్టాభిషిక్తుడైనది ఎవరు?
జ) అంగదుడు.

69) కిష్కిందకు సేనాధిపతి ఎవరు?
జ) నీలుడు.

70) సుగ్రీవుడు సీతాన్వేషణ ప్రయత్నములు ప్రారంభించెనని లక్ష్మణునికి తెల్పినది ఎవరు?
జ) తార.

71) సీతాన్వేషణలో భాగంగా తూర్పుదిశకు నాయకత్వం వహించినది ఎవరు?
జ) వినతుడు.

72) సుగ్రీవుని మేనమామ ఎవరు?
జ) సుషేణుడు.

73) సీతాన్వేషణలో భాగంగా దక్షిణ దిశకు నాయకత్వం వహించినది ఎవరు?
జ) అంగదుడు.

74) సీతాన్వేషణలో భాగంగా దక్షిణ దిశకు వెళ్ళిన వానరులు ఎవరి అనుగ్రహంతో ఆకలిదప్పికలు తీర్చుకున్నారు?
జ) స్వయంప్రభ.

75) జటాయువునకు అన్నగారు ఎవరు?
జ) సంపాతి.

76) హనుమంతుని శక్తియుక్తులు తెలుపుతూ ఆయనకు ప్రేరణ ఇచ్చినది ఎవరు?
జ) జాంబవంతుడు.

77) సముద్రలంఘనం చేసేందుకు హనుమ ఏ పర్వతము పైకి వెళ్ళెను?
జ) మహేంద్రపర్వత శిఖరము.

78) సముద్రం దాటుతున్న హనుమంతుని విశ్రాంతి కొరకు ఆగమని అడిగినది ఎవరు?
జ) మైనాకుడు.

79) సముద్రం దాటుతున్న హనుమంతుని పరిక్షించడానికి వచ్చిన నాగమాత ఎవరు?
జ) సురస.

80) సముద్రం దాటుతున్న హనుమంతుని మింగాలని చూచినది ఎవరు?
జ) సింహిక.

81) లంక ఎక్కడ ఉన్నది?
జ) త్రికూట పర్వతం మీద.

82) లంకకు చేరిన హనుమను మొదటగా చూచినది ఎవరు?
జ) లంకిణి.

83) హనుమ లంకలో ముందుగా ఏ పాదం మోపెను?
జ) ఎడమ.

84) రావణ అంత:పురమునందు హనుమ ఎవని చూచి సీతమ్మ తల్లి  అని భ్రమించెను?
జ) మండోదరి.

85) హనుమ లంకలో సీతమ్మను ఏ వృక్షము క్రింద చూచెను?
జ) శింశుపా వృక్షము క్రింద.

86) విభీషణుని కుమార్తె ఎవరు?
జ) త్రిజట.

87) రావణునికి వినాశం తప్పదని, రామజయం తథ్యమని తన స్వప్నవృత్తాంతమును తెలిపిన రాక్షసస్త్రీ ఎవరు?
జ) త్రిజట.
88) హనుమంతుడు లంకలో సీతమ్మను దర్శించి తనను ఏమని పరిచయం చేసుకున్నాడు?
జ) రామదూతగా.

89) శ్రీరాముడు గుర్తించగల ఆనమాలు అడిగిన హనుమకు సీతమ్మ ఏమి చెప్పెను?
జ) కాకాసురుని కథ.

90) రావణుని సైన్యం యొక్క శక్తి సామర్థ్యాలను తెలుసుకొనుటకు హనుమకు కనిపించిన మార్గం?
జ) అశోకవనమును ధ్వసం చేయుట.

91) అశోకవనమున హనుమను బ్రహ్మాస్త్రంతో బంధించినది ఎవరు?
జ) ఇంద్రజిత్.

92) దూతను చంపడం న్యాయం కాదని వారించినది ఎవరు?
జ) విభీషణుడు.

93) లంక నుండి బయలుదేరుటకు హనుమ ఏ పర్వతాన్ని ఎక్కాడు?
జ) అరిష్టం.

94) లంక నుండి వెనుకకు బయలుదేని మహేంద్రగిరి చేరుకోబోతున్న హనుమను తొలిగా గుర్తించినది ఎవరు?
జ) జాంబవంతుడు.

93) లంక నుండి బయలుదేరుటకు హనుమ ఏ పర్వతాన్ని ఎక్కాడు?
జ) అరిష్టం.

94) లంక నుండి వెనుకకు బయలుదేని మహేంద్రగిరి చేరుకోబోతున్న హనుమను తొలిగా గుర్తించినది ఎవరు?
జ) జాంబవంతుడు.
95) లంక నుండి వచ్చిన హనుమ ఏమని ప్రకటించెను
జ) చూచాను సీతమ్మను అని.

96) సీతమ్మ జాడ తెలిసిన ఆనందంలో వానరులు ఎక్కడికి వెళ్ళారు?
జ) మధువనం.

97) మధువనమును ఎవరు కాపాడుతున్నారు?
జ) సుగ్రీవుని మేనమామ దధిముఖుడు.

98) సీతమ్మను చూచిన గుర్తుగా శ్రీరామునికి హనుమ ఏమి ఇచ్చాడు?
జ) చూడామణి.

99) ఎవరి హితబోధ రావణునికి చెవిటివాని ముందు శంఖం ఊదినట్లు అయింది?
జ) విభీషణుడు.

100) సీతాపహరణం గూర్చి తెలుసుకున్న కుంభకర్ణుడు పనిజరిగిన పిదప తనకు తెల్పుట గూర్చి ఏమనెను?
జ) గతజలసేతు బంధనం.

101) రావణుని అధర్మమార్గమును విబేధించి రామలక్ష్మణులను శరణు కోరినది ఎవరు?
జ) విభీషణుడు.

102) ఎక్కుపెట్టిన బాణం వృధాకారాదని దానిని ఎచట ప్రయోగించవలెనో అడిగిన రామునికి సముద్రుడు ఏమి చూపెను?
జ) ద్రుమ కుల్యం.

103) సముద్రం పై సేతువు నిర్మించేందుకు అర్హుడు ఎవరని సముద్రుడు చెప్పెను?
జ) నలుడు.

104) రామసేతువు పొడవు, వెడల్పులు ఎంత?
జ) 100 యోజనములు పొడవు 10 యోజనములు వెడల్పు

105) రాముని బలం తెలుసుకునేందుకు వానరులుగా రూపాలుధరించి వారితో కలిసిన రావణమంత్రులెవరు?
జ) శుక సారణులు.

106) శ్రీరామునిదే అనిపించు మాయాశిరస్సు, ధనుర్బాణములు రావణుని ఆజ్ఞతో సీతమ్మకు చూపినది ఎవరు?
జ) విద్యుజ్జిహ్వుడు.

107) సీతను ఊరడించి రాముని క్షేమసమాచారం తెలిపినది ఎవరు?
జ) విభీషణుని భార్య సరమ.

108) హీన గ్రీవుడు అనగా ఏమి?
జ) తల తెగిన వాడు.

109) లంకలో ప్రవేశించిన వానర వీరులతో శ్రీరాముడు ఏపర్వతమును చేరుకున్నారు?
జ) సువేల

110) సుషేణుని చేతిలో మరణించినది ఎవరు?
జ) విద్యున్మాలి.

111) రావణుని కుమారుడు ఇంద్రజిత్ ఎవని చేతిలో ఓడిపోయెను?
జ) అంగదుడు.

112) కపటయుద్ధంతో ఇంద్రజిత్ ఏ అస్త్రముఉపయోగించి రామలక్ష్మణులు మూర్ఛపోయేటట్లు చేసెను?
జ) నాగాస్త్రం.

113) ఎవని రాకతో రామలక్ష్మణులు నాగాస్త్రం ప్రభావం నుండి విముక్తులైనారు?
జ) గరుత్మంతుని.

114) రావణుడు ఎవరి శక్తిని మెచ్చుకుని యుద్ధస్ఫూర్తిని చాటాడు?
జ) హనుమ.

115) కుంభకర్ణుని ఏ అస్త్రంతో రాముడు హతమార్చినాడు?
జ) ఐంద్రాస్త్రం.

116) యుద్ధభూమిలో 'హనుమ జీవించి ఉంటే వానరసైన్యం అంతా జీవించి ఉన్నట్లే' అన్న భావన ప్రకటించినది ఎవరు
జ) జాంబవంతుడు.

117) శత్రుసంహారం కోసం ఇంద్రజిత్ చేసిన హోమం?
జ) నికుంభిలా అభిచార హోమం.

118) యుద్ధభూమిలో లక్ష్మణుని పరిక్షించి చనిపోలేదని నిర్ధారించినది ఎవరు?
జ) సుషేణుడు.

119) రావణుని వధించడానికి బ్రహ్మాస్త్రం ప్రయోగించవలసినదిగా సూచించినది ఎవరు?
జ) మాతలి.

120) దేశవిదేశములలో వచ్చిన అన్ని రామాయణములకు మాతృక ఏది?
జ) వాల్మీకి రామాయణం.

121) ఉత్తరాదిన ప్రసిద్ధినొందిన రామచరిత మానస్ ను తులసీదాస్ ఏ భాషలో రచించారు?
జ) అవధి.

122) రావణుడు ప్రయోగించిన ఏ ఆయుధం లక్ష్మణుని ఎదలో నాటుకున్నది?
జ) శక్తి.

123) స్వభావముచేతనే ఐశ్వర్యము కలవాడు ఎవరు?
జ) ఈశ్వరుడు.

124) అంధకారమనే అజ్ఞానమును భేదించువారెవరు?
జ) గురువు.

125) గృహమును ధరించునది ఎవరు?
జ) పురంధ్రి.

# రామాయణంలోని 50 పాత్రలు

అహల్య
దశరథుడు
దశకంఠుడు
గరుడ
గౌతమ
హనుమాన్
ఇంద్రజిత్
జాంబవంతుడు
జనకుడు
జటాయువు
కైకేయి
కౌసల్య
గుహుడు
ఖరదూషణాదులు
కుంభకర్ణ
కుశ
లక్ష్మణుడు
లవ
మాండవ
మంథర
మరీచ
మేఘనాధుడు
నలుడు
తాటక
తులసీదాస్
ఊర్మిళ
వాలి
వాల్మీకి
వానర
వసిష్ఠ
విభీషణుడు
విష్ణు
విశ్వామిత్ర
రాముడు
రావణుడు
సంపాతి
శత్రుఘ్న
శబరి
శతానంద
శివ
శ్రవణుడు
శ్రుతకీర్తి
శూర్పణఖ
సీత
సుగ్రీవుడు
సుమంత
సుమిత్ర
సునయన
సుషేణుడు

# భారతంలోని పాత్రలు

సత్యవతి
పరాశరుడు
వ్యాసుడు
శంతనుడు
గంగాదేవి
భీష్ముడు
విచిత్రవీర్యుడు
చిత్రాంగదుడు
అంబ
అంబిక
అంబాలిక
పాండురాజు
ధృతరాష్ట్రుడు
గాంధారి
శకుని
కుంతిభోజుడు
కుంతి
మాద్రి
దుర్వాసుడు
కర్ణుడు
ధర్మరాజు
భీముడు
అర్జునుడు
నకులుడు
సహదేవుడు
దుర్యోధనుడు
దుశ్శాసనుడు
భానుమతి (మహాభారతం)
రాధ (మహాభారతం)
ద్రోణాచార్యుడు
కృపాచార్యుడు
అశ్వత్థామ
శ్రీకృష్ణుడు
దేవకి
వసుదేవుడు
రేవతి
శశిరేఖ
ఉగ్రసేనుడు
కంసుడు
నందుడు
యశోద
శిశుపాలుడు
జర
జరాసంధుడు
విదురుడు
హిడింబి
హిడింభాసురుడు
బకాసురుడు
ద్రౌపతి
ద్రుపదుడు
దుస్సల
సైంధవుడు
సత్యభామ
రుక్మిణి
బలరాముడు
సాత్యకి
సుధాముడు
జాంబవతి
ప్రమీల
అభిమన్యుడు
ఉత్తర
విరాటరాజు
కీచకుడు
ఏకలవ్యుడు
సూర్యుడు (మహాభారతం)
దేవేంద్రుడు
యమధర్మరాజు (మహాభారతం)
అశ్వినీదేవతలు
శల్యుడు
జనమేజయుడు
వైశంపాయనుడు

# సమాజ సేవలో మా ప్రయాణం

- From 1985 — భక్తిసేవ
- From 1992 — ముక్తిధామ్
- From 2005 — సంస్కృతీ ఉత్సవ్
- From 2007 — సహాయవాహన్
- From 2014 — వెబ్‌సైట్
- From 2015 — సక్సెస్ మంత్ర
- From 2017 — పితృనిధి, బ్రదర్‌హుడ్ బైక్ జర్నీ
- From 2018 — జ్ఞానపూర్ణిమ తులసి భక్తిధార
- From 2019 — క్రియేటివ్ లెర్నింగ్ ఐ స్టాండ్ ఫర్ ది నేషన్ బైక్ జర్నీ
- From 2020 — లైఫ్‌స్కిల్స్ 20-30
- From 2021 — సనాతనం పక్షపత్రిక
- From 2022 — అన్నప్రసాద వితరణ

www.akonditrust.com


**శ్రీ సకలకార్యసిద్ధి మరకత హనుమాన్ మందిర్**

అమలాపురం - 533201, డా.బి.ఆర్.అం.కోనసీమ జిల్లా,
ఆంధ్రప్రదేశ్, భారతదేశం. 9885450524